

State Council of Educational Research and Training
Andhra Pradesh

# తెలుగుతోట

## తెలుగు వాచకం

3

F6R2B1



సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

सत्यमेव जयते

# భారత రాజ్యాంగం

## ప్రవేశిక

భారతదేశ ప్రజలమైన మేము 1949వ సంవత్సరం, నవంబర్ నెల 26వ తేదీన ఈ భారత రాజ్యాంగాన్ని మాకోసం రూపొందించుకొని, మాకు మేమే సమర్పించుకున్నాం.

ఆ క్రమంలో భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ప్రకటిస్తున్నాం.

భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఈ క్రింది సౌలభ్యాలు కలిగించటం లక్ష్యంగా కలిగి ఉంటుంది :

- సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం.
- ఆలోచనా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ, నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగివుండే స్వేచ్ఛ, ఆరాధనా స్వేచ్ఛ.
- సమాన హెూదా, సమాన అవకాశాలు.
- ప్రజలందరిలో దేశ సమైక్యతను, అఖండతా భావాన్ని, సోదర భావాన్ని, వ్యక్తి గౌరవాన్ని పెంపొందించడం.

# భారత రాజ్యాంగం

## ప్రాథమిక బాధ్యతలు

**విభాగము – IVఎ, అధికరణం 51ఎ**

**ఈ కిందివి భారతదేశ పౌరుల బాధ్యతలు :**

- భారత రాజ్యాంగానికి బద్ధులై ఉండాలి. జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని, రాజ్యాంగ ఆశయాలను, రాజ్యాంగ సంస్థలను గౌరవించాలి.
- భారత స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన మహెూన్నత ఆశయాలను అనుసరించాలి.
- భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమైక్యతను గౌరవించటం, సంరక్షించటం.
- భారతదేశాన్ని సంరక్షించుకోవటం, అవసరం ఏర్పడినప్పుడు (ప్రభుత్వం ఆదేశించినపుడు) ప్రభుత్వానికి సేవలందించటం.
- మత, ప్రాంతీయ, వేర్పాటువాద, భాషాపరమైన సంకుచిత భావాలకు అతీతంగా సోదర భావాన్ని, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించటం, స్త్రీల గౌరవాన్ని కించపరిచే పద్ధతులు, చర్యలను నిరసించటం.
- విభిన్న సంస్కృతుల సమ్మిళితమైన మన గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించటం.
- అడవులు, సరస్సులు, నదులు, వన్యమృగాలతో సహా మన జాతీయ పర్యావరణాన్ని సంరక్షించటం, సమస్త జీవుల పట్ల ప్రేమానురాగాలను కలిగి ఉండడం.
- శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ వాదాన్ని పెంపొందించుకోవటం.
- హింసావాదాన్ని వ్యతిరేకించటం, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించటం.
- వ్యక్తిగతంగాను, సమిష్టి కృషి ద్వారాను ఉన్నత శిఖరాలను అధిరోహించటం ద్వారా దేశ ఔన్నత్యాన్ని పెంపొందించటం.
- ఆరు నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు విద్యావకాశాలను కల్పించటం ఆ పిల్లల తల్లిదండ్రుల లేక సంరక్షకుని బాధ్యత (86వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ క్లాజు చేరింది.)

CHILD LINE 1098 NIGHT & DAY

# తెలుగు తోట - 3
## మూడవ తరగతి

### పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి


శ్రీ ప్రవీణ్ ప్రకాష్ I.A.S
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్

శ్రీ ఎస్. సురేష్ కుమార్ I.A.S
కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్

శ్రీ బి. శ్రీనివాసరావు I.A.S
స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్

శ్రీ కె. రవీంద్రనాథ్ రెడ్డి, M.A., B.Ed.,
సంచాలకులు, ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం, ఆంధ్రప్రదేశ్

డా॥ బి. ప్రతాప్ రెడ్డి M.A., B.Ed., Ph.D
సంచాలకులు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్


### కార్యక్రమ సమన్వయకర్త


డా॥ జి. కేశవ రెడ్డి M.Sc., M.Sc., M.Ed., M.Phil., Ph.D
ఆచార్యులు, విద్యాప్రణాళిక పాఠ్యపుస్తక విభాగము, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్


### సంపాదక వర్గం


డా. డి. చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ప్రధానాచార్యులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్.

డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ఆచార్యులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,

డా. పరిమి రామనరసింహం
విశ్రాంత తెలుగు ఆచార్యులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. కడిమెళ్ళ వరప్రసాద్
విశ్రాంత తెలుగు పండితులు, నర్సాపురం, పశ్చిమగోదావరి.

శ్రీ ఆలూరు శిరోమణిశర్మ
విశ్రాంత తెలుగు పండితులు, నెల్లూరు


### గౌరవ సలహాదారులు


డా॥ టి. సత్యనారాయణ MA., M.Phil., Ph.D., PGDT.,
ప్రధానాచార్యులు, తెలుగు విభాగం, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

ఎ. డి. వి. ప్రసాద్ MA., M.Ed., M.Phil.,
విశ్రాంత ఉపన్యాసకులు, జిల్లా విద్యా శిక్షణా సంస్థ, దూబచర్ల, ప॥ గోదావరి జిల్లా.

షేక్. నజీర్ బాషా MA., B.Ed.,
విశ్రాంత ఉపాధ్యాయుడు, కోట, నెల్లూరు జిల్లా.


**సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ**

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2020*
*New Impression - 2021, 2022, 2023, 2024*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho

Title Page 220 G.S.M. White Art Card

**సమగ్ర శిక్షా, పాఠశాల విద్యాశాఖ,**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

# వందే మాతరం

- బంకించంద్ర ఛటర్జీ



వందే మాతరం వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్రజ్యోత్స్నాపులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

# మా తెలుగు తల్లి

- శంకరంబాడి సుందరాచారి



మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకటసుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్నవారు

**గజ్జెల దుర్గారావు**
ఉపాధ్యాయుడు
మం.ప. ప్రాథమికోన్నత పాఠశాల,
చెరువు మాధవరం, జి.కొండూరు మండలం, కృష్ణా

**తలారి రామాంజనేయులు**
ఉపాధ్యాయుడు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
ఆత్మకూరు, అనంతపురం

**పోతుగంటి ఆంజనేయులు**
ఉపాధ్యాయుడు
మం.పరిషత్ ప్రాథమిక పాఠశాల -బూదవాడ
(మెయిన్) జె. పంగలూరు మండలం, ప్రకాశం

**లెంక జగదీశ్వర రావు**
ఉపాధ్యాయుడు
మం.ప.ప్రాథమికోన్నత పాఠశాల,
బి.రాజేరు, బొండపల్లి మండలం, విజయనగరం

**కంద్రాతి శ్రీవాణి భార్గవి**
ఉపాధ్యాయిని
మం.పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,
వెంగముక్కపాలెం, ఒంగోలు, ప్రకాశం.

**అగుదూరి సరళమ్మ**
ఉపాధ్యాయిని
పి.జె.ఆర్. మం.పరిషత్ ప్రాథమికోన్నత
పాఠశాల, సి.కె.పల్లి, చిత్తూరు

**నక్కా దేవిడ్ రాజు**
ఉపాధ్యాయుడు
మం.ప.ప్రా. పాఠశాల నెం.1, గోపాలపురం,
రావులపాలెం మం, తూర్పు గోదావరి

**సయ్యద్ ఖాసిం**
ఉపాధ్యాయుడు
మం. ప. ప్రాథమికోన్నత పాఠశాల,
కొటికలపూడి, ఇబ్రహీంపట్నం, కృష్ణా

## విషయనిపుణులు, సమన్వయకర్తలు

**డా. టి.వి.ఎస్. రమేష్**
పాఠ్యపుస్తకాల సమన్వయకర్త
విద్యాప్రణాళిక పాఠ్యపుస్తక విభాగము,
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

**శ్రీనివాసుల రఘురామ్**
తెలుగు పాఠ్యపుస్తక సమన్వయకర్త
మం.ప. ఆ. ప్రా. పాఠశాల, పేరేచెర్ల,
మేడికొండూరు, గుంటూరు

## సాంకేతిక సహాయకులు, విషయ నిపుణులు

**డా. వేంపల్లి గంగాధర్**
జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ముద్దనూరు,
వై.ఎస్.ఆర్. కడప

**వంగీపురం స్వర్ణలత**
ఎస్.పి.పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల, తాళ్ళపూడి,
పశ్చిమగోదావరి

**మూల తాతయ్య**
ఉపాధ్యాయుడు
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల,
కిల్లోయి కాలనీ, మందస మం॥,
శ్రీకాకుళం

## చిత్రకారులు

**ఉత్తమ్**

**డి.ఎస్.కె.వి. శాస్త్రి**

## లే అవుట్ డిజైనింగ్

**స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్**

# ఉపాధ్యాయులకు సూచనలు

3వ తరగతి నూతన తెలుగు పాఠ్యపుస్తకం భాషను అత్యంత సమర్థంగా నేర్పడానికి ఉపకరించేలా రూపొందించడం జరిగింది. ప్రాథమిక స్థాయిలో కీలకమైన 3వ తరగతి పాఠ్యపుస్తకం అన్ని ప్రాంతాల కవుల రచనలతో అలరిస్తుంది.

పాఠ్యపుస్తకంలో మాతృభాషపై మక్కువ పెంచేలా పాఠాలు, అభ్యాసాలు పొందుపరిచాం. పాఠ్యపుస్తకంతో బాటు పిల్లలకు భాషా సామర్థ్యాల సాధనకై సాధనలను కూడా ఇస్తున్నాం. మొదటి రెండు పాఠాలలోని గేయం, కథ జూన్, జులై నెలల్లో సంసిద్ధతా పాఠాలుగా నిర్వహించాలి. ఆగష్టు నెల నుండి పాఠాలు పూర్తి స్థాయిలో బోధించాలి.

మాతృభాష బోధనకు ప్రతిరోజు 90 నిమిషాల సమయం ఉంటుంది. ఇందులో మొదటి 45 నిమిషాలు ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. రెండవ 45 నిమిషాలు ఆ రోజు బోధించిన అంశం ఆధారంగా సాధనలోని అంశాలను పిల్లలతో జట్టుగానూ వ్యక్తిగతంగానూ చేయించాలి.

ప్రతి పాఠం ఒక సన్నివేశ చిత్రంతో ప్రారంభమవుతుంది. చిత్రం గురించి పిల్లలతో మాట్లాడించటం ఒక ఉన్ముఖీకరణంగా ఉపయోగపడుతుంది. ఇది పాఠంలోకి వెళ్ళడానికి తోడ్పడుతుంది. దీని కిందే ఉక్తలేఖనం రాయడానికి స్థలం ఉంది. దీని ద్వారా పిల్లల స్థాయిని అంచనా వేయడానికి తోడ్పడుతుంది.

పాఠం బోధించడం అంటే సన్నివేశ చిత్రం నుండి 'ఈ మాసపు కథ' శీర్షికతో ఇచ్చిన కథ వరకు నిర్వహించవలసి ఉంటుంది. అలాగే ఒక పాఠానికి సాధనలో ఇచ్చిన అభ్యాసాలను పూర్తి చేయడం కూడా పాఠం బోధించడంలో భాగంగానే భావించాలి.

వీటి కోసం పూర్తితరగతి కృత్యం ద్వారా గానీ, జట్టు పని ద్వారా గానీ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. అభ్యాసికలో వ్యక్తిగతంగా చేసే కృత్యాలను పర్యవేక్షించాలి.

### బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ

మొదటి 45 నిమిషాలు కింది సోపానాలు పాటించాలి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఉపోద్ఘాతం | : | పలకరింపు, ఉన్ముఖీకరణ, నేపథ్యం. |
| 2. | పాఠ్యాంశ బోధన / సామర్థ్యాల అవగాహన | : | చిత్రాలను గురించి మాట్లాడించటం, పిల్లలతో బాహ్యపఠనం, ఉపాధ్యాయుడి ఆదర్శ పఠనం, పిల్లలతో అర్థసంగ్రహణ, పాఠ్యాంశ విషయంపై చర్చ, అవగాహన. |
| 3. | అవగాహన పరిశీలన | : | ఆ రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించటం. |

రెండవ 45 నిమిషాలు పాటించవలసిన సోపానాలు

1. అభ్యాస వివరణ, జట్టు కృత్యాల నిర్వహణ
2. వ్యక్తిగత కృత్యాలు చేయించడం, పర్యవేక్షించడం

- పాఠం చివర ఉన్న 'ఈ మాసపు పాట' పిల్లలందరికీ కంఠస్థం కావాలి. 'ఈ మాసపు కథ' శీర్షికతో ఉన్న కథను పిల్లలు సొంతమాటల్లో చెప్పగలగాలి. వాళ్ళని స్వతంత్ర పాఠకులుగా ఎదగనివ్వాలి.
- సాధనలోని కృత్యాలను పిల్లలు వారంతటవారు సొంతంగా చేసేలా చూడాలి.
- సాధనలో ఒక పాఠానికి సంబంధించిన అభ్యాసాలు పూర్తి చేసాక, 'నేను నేర్చుకున్నవి' శీర్షికతో ఉన్న స్వీయమూల్యాంకనాన్ని పిల్లలతో పూర్తి చేయించాలి.
- పిల్లల అభ్యసనంలో పాఠ్యపుస్తకం, సాధన రెండూ సమాన ప్రాధాన్యత కలిగిన సాధనాలుగా భావించాలి.
- **'పద్యరత్నాలు'** లోని పద్యాలను నెలకు ఒకటి చొప్పున పిల్లలతో ధారణ చేయించాలి.
- ప్రతీ పాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు ప్రణాళికను రూపొందించుకుని అమలు చేయాలి. భాష నేర్చుకోవడం, బోధనాభ్యసన ప్రక్రియలలో పిల్లల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది. పిల్లల అర్థవంతమైన అభ్యసనానికి, తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు, ప్రణాళికలు రూపొందించుకోవటానికి, అమలు చేయటానికి ఉపాధ్యాయుల నిర్ణయమే అంతిమం.

# విద్యార్థులకు సూచనలు

పిల్లలూ!

తెలుగు పాఠ్యపుస్తకం మీకోసం అందమైన చిత్రాలతో రంగు రంగులతో అందిస్తున్నాం. తెలుగు భాష బాగా నేర్చుకోవడానికి, సమర్థంగా ఉపయోగించడానికి ఈ పాఠ్యపుస్తకం మీకు దోహదపడుతుంది. అందుకు మీరు చేయవలసింది పాఠ్య పుస్తకాన్ని బాగా ఉపయోగించుకోవడమే. అదెలాగో చూద్దాం...

- ప్రతి పాఠం ఒక సన్నివేశ చిత్రంతో ప్రారంభమవుతుంది. అది పాఠం వైపు మిమ్మల్ని తీసుకెళుతుంది. ఆ చిత్రం గురించి స్వేచ్ఛగా మాట్లాడండి.
- సన్నివేశ చిత్రాన్ని చూసి మీరు ఎన్ని పదాలు రాయగలుగుతారో చిత్రం కింద రాయండి.
- కవి పరిచయం గురించి మీ ఉపాధ్యాయులు చెబుతారు. ఆ కవి గురించి మరిన్ని విషయాలు తెలుసుకోండి.
- పాఠం చిత్రాల గురించి మాట్లాడండి. మీ అనుభవాలను జోడించి చెప్పండి. పాఠం సొంత మాటల్లో చెప్పండి.
- పాఠాన్ని బాగా చదవండి. అర్థం కాని పదాల కింద గీత గీసి నిఘంటువును పరిశీలించి అర్థాలు తెలుసుకోండి.
- మీ ఉపాధ్యాయులు పాఠం బోధించేటప్పుడు శ్రద్ధగా వినండి. సందేహాలను నివృత్తి చేసుకోండి. అర్థం కానివి అడిగి తెలుసుకోండి.
- పాఠం చివర 'ఇవి చేయండి' శీర్షికన అభ్యాసాలు ఉంటాయి. అవి మీ భాషా సామర్థ్యాలను పెంచుతాయి.
- అభ్యాసాలు ఉపాధ్యాయుని సహాయంతో చేసేవి కొన్ని, మీ మిత్రులతో కలిసి జట్టుగా చేసేవి కొన్ని, మీరు వ్యక్తిగతంగా చేసేవి కొన్ని ఉంటాయి.
- ప్రతి అభ్యాసం చేసేటప్పుడు మీరు ఉత్సాహంగా పాల్గొనాలి. ఈ అభ్యాసాల సాధన వల్లనే మీ భాషా పరిజ్ఞానం పెరుగుతుంది. ఇవి అర్థం చేసుకుని సొంతంగా చేయండి.
- **వినడం - ఆలోచించి మాట్లాడడం**లోని ప్రశ్నలకు స్వేచ్ఛగా సమాధానాలు చర్చించండి.
- **చదవడం - వ్యక్తపరచడం**లో ఇచ్చిన పేరాలను బాగా చదవండి. జట్లలో చర్చించండి. సమాధానాలను సొంతంగా రాయండి.
- **పదజాలం** కృత్యంలో మీరు నూతన పదజాలాన్ని నేర్చుకుంటారు. వాటిని మీరు జట్లలో చర్చించండి. మీ సొంతంగా నూతన పదజాలాన్ని తయారు చేయండి.
- **స్వీయ రచన**లోని ప్రశ్నలు పాఠానికి సంబంధించినవే. అవి మీరు సొంత మాటల్లో రాయాలి.
- **సృజనాత్మకత** కృత్యంలో మీకు భాషపై పట్టు రావడానికి వివిధ ప్రక్రియలను పరిచయం చేసాం. పాటను పొడిగించి రాయడం, సంభాషణలు రాయడం, లేఖ రాయడం, దినచర్య రాయడం వంటి ప్రక్రియలను నేర్చుకుంటారు. వీటిని ఉపాధ్యాయులతో, జట్టులో చర్చించిన తరువాత ఎవరికి వారు సొంతంగా రాయండి.
- **ప్రశంస** కృత్యం మీ మిత్రులను ఎలా అభినందించాలో నేర్పుతుంది. మిత్రులను అభినందించండి. అది వారికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.
- **ప్రాజెక్టు పనులు** మీ భాషాభిమానాన్ని పెంచుతుంది. కథలను సేకరించడం తరగతి గదిలో చర్చించడం ద్వారా భాషపై మక్కువ పెరుగుతుంది. మీ విస్తార పఠనానికి అది ఉపయోగపడుతుంది.
- **భాషాంశాలు** తెలుగు భాషా నియమాలను తెలుపుతుంది. వాటిని మీ ఉపాధ్యాయుల సహాయంతో అర్థం చేసుకోండి. మన భాష నిర్మాణంలోని సూత్రాలను తెలుసుకున్నప్పుడే భాషను బాగా వినియోగించగలుగుతారు.
- **ఈ మాసపు పాట**ని కంఠస్థం చేయండి. రాగభావయుక్తంగా పాడండి. అభినయం చేయండి.
- పాఠ్య పుస్తకంలోని పాటలన్నీ సాధన చేయండి. మీ పాఠశాలలో ప్రదర్శించండి.
- కథలను చదవండి. మీకు అర్థమైన విధంగా సొంత మాటల్లో చెప్పండి.
- కథలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోండి. అందుకోసం మీ పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను బాగా చదవండి.
- పాఠ్య పుస్తకంతో బాటు మీకు భాషా సామర్థ్యాలను పెంచడానికి 'సాధన' పేరుతో అభ్యాసాలను ఇస్తున్నాం.
- 'సాధన' లోని కృత్యాలు మీరు సొంతంగా చేయగలిగినవి, జట్టులో చర్చించి చేసేవిగా ఉంటాయి.
- తెలుగు భాష బాగా నేర్చుకోవడం అంటే భాషను సమర్థంగా వినియోగించడమే. అందుకు పాఠాన్ని బాగా అర్థం చేసుకోండి. మీ ఉపాధ్యాయులతో చర్చించండి. సాధన చేయండి.

F8U4P7

# విషయసూచిక


| క్ర.సం. | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| 1. | తెలుగు తల్లి (సంసిద్ధతా పాఠం) | దేశభక్తి | గేయం | జూన్ | 1- 6 |
| 2. | మర్యాద చేద్దాం (సంసిద్ధతా పాఠం) | హాస్యం | కథ | జులై | 7-12 |
| 3. | మంచి బాలుడు | సహానుభూతి | గేయకథ | ఆగష్టు | 13-22 |
| 4. | నా బాల్యం | కళలు | ఆత్మకథ | సెప్టెంబరు | 23-32 |
| 5. | పొడుపు-విడుపు | భాషాభిరుచి | సంభాషణ | అక్టోబరు | 33-44 |
| 6. | మేమే మేక పిల్ల | పరస్పర సహకారం | కథ | నవంబర్ | 45-54 |
| 7. | పద్యరత్నాలు | నైతిక విలువలు | పద్యాలు | డిసెంబర్ | 55-66 |
| 8. | మా ఊరి ఏరు | ప్రకృతి వర్ణన | గేయం | జనవరి | 67-76 |
| 9. | తొలిపండుగ | సంస్కృతీ సంప్రదాయాలు | కథనం | ఫిబ్రవరి | 77-86 |
| 10. | పున:శ్చరణ | | మార్చి, ఏప్రియల్ | | |

# ఆశించిన అభ్యసన ఫలితాలు

1. వినడం, ఆలోచించి మాట్లాడడం

◆ విన్న, చూసిన, చదివిన అంశాలను క్రమ పద్ధతిలో సొంతమాటల్లో చెప్పాలి. ◆ చర్చల్లో స్వేచ్ఛగా పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పాలి. ◆ గేయాలు రాగంతో పాడాలి. అభినయం చేయాలి ◆ గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు, చిత్రాలు, పాత్రలు మొదలైన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడాలి, ప్రశ్నించాలి, చర్చించాలి. ◆ వ్యక్తుల గురించి, పాఠాలలోని పాత్రల గురించి తమ అభిప్రాయాలను చెప్పాలి.

2. చదవడం, వ్యక్తపరచడం

◆ గేయం, కథ, సంభాషణ, కథనం, పద్యం వంటి ప్రక్రియా రూపాలు ధారాళంగా చదవాలి. వాటి గురించి సంభాషించాలి, రాయాలి. ◆ చదివిన అంశాలలోని ప్రాస పదాలు, జంటపదాలు, వ్యతిరేకపదాలు మొదలైనవి గుర్తించాలి. ◆ చదివిన అంశాలలోని పదాల అర్థాలను సందర్భాన్ని బట్టి గ్రహించాలి. ◆ చదివిన అంశం గురించి అర్థం చేసుకోవాలి, సొంతమాటల్లో చెప్పాలి, రాయాలి.

3. పదజాలం

◆ నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించాలి. ◆ సందర్భాన్ని బట్టి అర్థాలను, నిఘంటువు ద్వారా తెలుసుకొని అర్థవంతంగా పదాలను వాక్యాలలో ఉపయోగించాలి. ◆ భాషా క్రీడల ద్వారా సందర్భోచితంగా పదాలను రాయాలి.

4. స్వీయరచన

◆ విన్న, చదివిన, తెలిసిన అంశాల గురించి సొంతంగా రాయాలి. ◆ పాఠ్యాంశాల్లో పాత్రల గురించి, స్థలాల గురించి సంఘటనల గురించి సారాంశాలు మొదలైన వాటిని సొంత మాటల్లో రాయాలి. ◆ తప్పులు లేకుండా విరామ చిహ్నాలు ఉపయోగించి క్రమపద్ధతిలో రాయాలి. ◆ రాసేటప్పుడు వాక్యాలను అర్థవంతమైన పదాలను ఉపయోగించి రాయాలి.

5. సృజనాత్మకత

◆ గేయాలను, కథలను పొడిగించాలి. కథను ఊహించి రాయడం, సంభాషణ మొదలైన వాటిని రాయాలి. ◆ గేయాలను రాగయుక్తంగా పాడాలి. కథలోని పాత్రలను అభినయం చేయాలి. ◆ బుర్రకథ అభినయం చేయడం, పొడుపు కథలు తయారు చేయడం, పద్యాన్ని రాయడం వంటి సృజనాత్మక రచనలు చేయగలగాలి.

6. ప్రశంస

◆ ఇతర రచనలలోని భాషను, ఇతరుల ఆలోచనలను, భావోద్వేగాలను, సంస్కృతీ సంప్రదాయాలను, భాషాశైలిని గౌరవించగలగాలి. ఇతరులు చేసిన మంచి పనులను, వారి విజయాలను అభినందించాలి.

7. భాషాంశాలు

◆ పదాలలోని హ్రస్వ, దీర్ఘాక్షరాలు, అల్పప్రాణ, మహాప్రాణ అక్షరాలను స్పష్టంగా పలకడంలో తేడాను గుర్తించాలి

◆ భాషా వ్యాకరణాంశాలు (నామవాచకాలు, సర్వనామాలు, క్రియ మొదలైనవి) గుర్తించాలి. వాక్య నిర్మాణం చేయాలి.

◆ తమ రచనలో విరామ చిహ్నాలను ఉపయోగించి (పూర్ణ విరామం, స్వల్ప విరామం) రాయాలి.

◆ వ్యాకరణ సూత్రాలను కంఠస్థం చేయకుండా భాషా నియమాలను, వాక్య నిర్మాణాన్ని పరిశీలించి అవగాహన చేసుకోవాలి.

◆ పారిభాషిక పదాలను తెలుసుకొని ఉపయోగించాలి.

సంసిద్ధతా పాఠం

# 1. తెలుగు తల్లి

S7J1S9

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. పాఠశాలలో ఏం జరుగుతున్నది? ఎవరెవరు ఏం చేస్తున్నారు?
3. మీరెప్పుడైనా పాఠశాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొన్నారా? చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

____________ ____________ ____________

____________ ____________ ____________

# తెలుగు తల్లి





అదెవో తెలుగుతల్లి
అందాల నిండు జాబిల్లి

ఆనందాల కల్పవల్లి
అదే నీ తెలుగుతల్లి

పదవోయి తెలుగోడా
అదె నీ తెలుగు మేడ

సంకెళ్ళు లేని నేల
సంతోష చంద్రశాల

కనవోయి తెనుంగు రేడా
అదె నీ అనుంగు నేల

అదిగో సుదూర నేల
చనవోయ్ తెలుగు వీరా!

పదవోయి నిర్భయంగా
పదవోయి నిశ్చయంగా

కదలవోయ్ ఆంధ్ర కుమారా
నిద్ర వదలవోయ్ నవ యుగం

నిర్మింపగ సాగవోయ్
కదలవోయ్ ఆంధ్ర కుమారా!

## పదాలు - అర్థాలు

| | | | |
|---|---|---|---|
| కల్పవల్లి | = కోరిన కోర్కెలు తీర్చేది | అనుంగు | = ప్రియమైన |
| జాబిల్లి | = చందమామ | సుదూరం | = చాలా దూరం |
| తెనుంగు | = తెలుగు | చనవోయ్ | = వెళ్ళవోయి |
| చంద్రశాల | = చలువరాతి మేడ | నవ యుగం | = కొత్త కాలం |
| కనవోయి | = చూడవోయి | నిర్భయంగా | = భయం లేకుండా |
| రేడు | = రాజు | నిశ్చయంగా | = నమ్మకంగా, తప్పనిసరిగా |

### గేయ సారాంశం

మన తెలుగు తల్లి అందమైన నిండు చందమామ వంటిది. మనం కోరిన కోరికలు తీర్చి, ఆనందాల నిచ్చే మన తెలుగుతల్లి.

ఓ తెలుగువాడా! ముందుకు నడు. ఈ తెలుగు నేల అందమైన మేడ వంటిది. ఇది స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల నిచ్చే చక్కని నేల. సంతోషాలనిచ్చే చలువరాతి మేడ వంటిది మన తెలుగు నేల. అదే నీ ప్రియమైన నేల.

ఈ తెలుగు నేల విశాలమైనది. ఓ తెలుగు వీరుడా! కొత్తలోకం నిర్మించడానికి నడుం బిగించి ముందుకు సాగిపో. భయం లేకుండా ముందుకు వెళ్ళు. నీదే విజయం.

## కవి పరిచయం

### శ్రీరంగం శ్రీనివాసరావు

(30.4.1910 – 15.6.1983)



'శ్రీశ్రీ'గా ప్రసిద్ధి చెందిన శ్రీరంగం శ్రీనివాసరావు మహాకవి, అభ్యుదయ యుగకర్త, కథకులు, నాటకకర్త, విమర్శకులు, అనువాదకులు. 'మహాప్రస్థానం' తెలుగు కవిత్వాన్ని ఒక మలుపు తిప్పిన రచన. 'మరో ప్రస్థానం', 'ఖడ్గసృష్టి', ఆయన ఇతర రచనలు. 'అనంతం' వారి స్వీయ చరిత్ర.

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. గేయాన్ని రాగ యుక్తంగా పాడండి. అభినయం చేయండి.
2. ఈ గేయం ఎవరిని గురించి చెబుతుందో చెప్పండి.
3. తెలుగు తల్లిని గూర్చి కవి ఏమని వివరించారో చెప్పండి.
4. తెలుగు తల్లిని అందాల నిండు జాబిల్లి అన్నారు గదా! నిండు జాబిల్లిని చూస్తే మీకు ఏమనిపిస్తుందో చెప్పండి.

ఈ మాసపు పాట

# తల్లీ భారతి వందనము



పల్లవి :
తల్లీ భారతి వందనము
నీ ఇల్లే మా నందనము
మేమంతా నీ పిల్లలమూ
నీ చల్లని ఒడిలో మల్లెలమూ
॥తల్లీ భారతి॥

చరణం:
చదువులు బాగా చదివెదమమ్మా
జాతి గౌరవం పెంచెదమమ్మా
తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మా
॥తల్లీ భారతి॥

చరణం:
కుల మత భేదం మరిచెదము
కలతలు మాని మెలిగెదము
మానవులంతా సమానమంటూ
మమతను సమతను పంచెదము
॥తల్లీ భారతి॥

చరణం:
తెలుగు జాతికి అభ్యుదయం
నవ భారతికి నవోదయం
భావి పౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం
॥తల్లీ భారతి॥

## కవి పరిచయం



**దాశరథి కృష్ణమాచార్య** (22.7.1925 - 5.11.1987)

నిజాం నిరంకుశత్వం మీద ధిక్కార స్వరం వినిపించిన కవి. నిజాం రాచరికం నుంచి తెలంగాణ విమోచనకు మేలుకొలుపు పాడినవారు. పద్యాన్ని, పాటని కూడా సమానంగా నిర్వహించిన కవి. 'అగ్నిధార', 'రుద్రవీణ', 'మహాంధ్రోదయం', 'తిమిరంతో సమరం' మొదలైనవి ఆయన రచనలు. 'యాత్రాస్మృతి' వీరి స్వీయ చరిత్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్థాన కవిగా ఉన్నారు.

ఈ మాసపు కథ

# ఐకమత్యం

V6P8Y8



**రా**మాపురం అనే గ్రామంలో ఒక రైతు ఉండేవాడు. అతనికి ముగ్గురు కొడుకులు. వారు చిన్నప్పుడు కలిసిమెలిసి పెరిగారు. కాని పెద్దవాళ్ళయ్యే కొద్దీ వారిలో వారు కలహించుకోవడం మొదలు పెట్టారు. తండ్రి కలిసిమెలిసి ఉండమని వాళ్లకు ఎప్పుడూ చెప్తూ ఉండేవాడు. అయినా వాళ్లలో మార్పురాలేదు. వాళ్లలో మార్పు తేవడం ఎలా అని తండ్రి ఆలోచించాడు. ఒకరోజు వాళ్లతో కొన్ని పుల్లలు తెప్పించాడు. వాటిని కట్టగా కట్టమని చెప్పాడు.

మొదటి కొడుకును పిలిచాడు. పుల్లల కట్టను విరవమన్నాడు. అతను విరవలేకపోయాడు. రెండవ కొడుకుని పిలిచాడు. పుల్లల కట్టను విరవమన్నాడు. అతను కూడా విరవలేకపోయాడు. చివరిగా మూడవ కొడుకుని పిలిచాడు. పుల్లల కట్టను విరవమన్నాడు. పుల్లలకట్టను విరవడం అతనివల్ల కూడా కాలేదు.

తండ్రి ముగ్గురు కొడుకులను దగ్గరకు పిలిచాడు. పుల్లల కట్టను విప్పి విడివిడిగా ఒక్కొక్క పుల్లను విరవమని చెప్పాడు. వాళ్ళు అవలీలగా విరిచేశారు. అప్పుడు తండ్రి కొడుకులవైపు చూసి అడిగాడు, "మీకు ఏమర్థమైంది?"

"నాన్నా! కలసివుంటే మమ్మల్ని ఎవ్వరూ ఏమి చేయలేరు. విడిపోతే బలహీనులమైపోతాం. నాన్నా! ఇక కలసి వుంటాం. ఎప్పుడూ కలహించం" అన్నారు కొడుకులు.

తండ్రి సంతృప్తి చెందాడు.

## కవి పరిచయం

**లియో టాల్‌స్టాయ్** (9-9-1828 - 20-11-1910)

ఈ కథకు టాల్‌స్టాయ్ కథ ఆధారం. లియో టాల్‌స్టాయ్ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రష్యన్ కథకులు, నవలాకారులు. 'యుద్ధం-శాంతి', 'అన్నాకెరినీనా' వంటి గొప్ప నవలలు రచించారు.



సంసిద్ధతా పాఠం

# 2. మర్యాద చేద్దాం

X7E9F5

చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలోని వారు చేస్తున్న పనులు సరైనవేనా! ఎందుకు?
3. ఇలాంటి సంఘటనలు మీరెప్పుడైనా చూశారా! వాటి గురించి మాట్లాడండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

_______________ _______________ _______________

_______________ _______________ _______________

# మర్యాద చేద్దాం

పూర్వం కళింగ రాజ్యంలో పరమానందయ్య అనే పండితుడు ఉండేవాడు. ఆయనకి పన్నెండు మంది శిష్యులు. వారు చాలా అమాయకులు. వయసు పెరిగినా వారికి బుద్ధి పెరగలేదు. వారు చేసే పనులు కోపంతో పాటు నవ్వూ తెప్పిస్తుంటాయి.



ఒకరోజు పరమానందయ్యగారు భార్యతో కలిసి గుడికి వెళ్ళారు. అదే సమయంలో పొరుగూరి నుండి పేరయ్య అనే పండితుడు వచ్చాడు. వస్తూనే "ఓయ్ పరమానందం! ఒరేయ్ పరమా!" అంటూ కేకలు వేశాడు. ఆ కేకలు విన్న శిష్యులకు విపరీతమైన కోపం వచ్చింది. తమ గురువుగారిని "ఓయ్, ఒరేయ్ అంటాడా!" అనుకున్నారు.

అంతే ఆయన్ని ఇంట్లో స్తంభానికి కట్టేశారు. కొట్టటానికి కర్రల కోసం ఇద్దరు బయటికి వెళ్ళారు.

ఆ పండితుడి అదృష్టం బాగుంది. అదే సమయానికి పరమానందయ్య దంపతులు ఇంటికొచ్చారు. వస్తూనే పరమానందయ్య గారు "అయ్యో... అయ్యో... ఇదేం అఘాయిత్యంరా! ఈయన నా స్నేహితుడు రా!" అంటూ పేరయ్య కట్లు విప్పాడు. "సమయానికి నువ్వు రాకపోతే చంపేసేవారురా, పరమా!" అంటూ పేరయ్య బావురుమన్నాడు.

శిష్యులు బిక్కమొహం వేశారు. పరమానందయ్య గారు "పాపం వీళ్ళకేమీ తెలియదు. ఒట్టి అమాయకులు. వారిని క్షమించు" అన్నాడు.

పేరయ్య పరమానందయ్య దంపతులను పెళ్లికి పిలిచి వెళ్ళిపోయాడు. అపుడు పరమానందయ్య శిష్యులను పిలిచి కోప్పడి, "ఒరేయ్ మన ఇంటికి వచ్చే అతిథుల్ని గౌరవించి మర్యాదలు చేయాలి" అని చెప్పాడు. శిష్యులు సరేనని తలలూపారు.

పరమానందయ్యగారు భార్యతో కలసి పేరయ్య కూతురి పెళ్ళికి పొరుగూరు వెళ్ళారు. అదే అదనుగా ముగ్గురు దొంగలు ఆ రాత్రి పరమానందయ్య గారి ఇంటికి దొంగతనానికి వచ్చారు. ఇంటికి కన్నం వేయటం మొదలుపెట్టారు. ఆ అలికిడికి శిష్యులకు మెలకువ వచ్చింది. శిష్యుల్లో ఒకడు, "ఒరేయ్! పెద్ద మనుషులురా! అతిథిదేవుళ్ళు! ఇంట్లోకి దూరి వస్తున్నారు. బాగా మర్యాద చేద్దాం" అన్నాడు. వాళ్లు లోపలికి దూరివస్తున్న ఒక్కొక్కరినీ లోపలకి లాగారు. ఎవరూ లేరని ఇంట్లో చొరబడిన దొంగలు ఆ పన్నెండుమంది శిష్యులను చూసి మొదట భయపడ్డారు. తరువాత వారి అమాయకత్వాన్ని గ్రహించారు. చప్పుడైతే ఊరి జనులు నిద్ర లేస్తారని, మౌనంగా ఉన్నారు.



శిష్యులు గురువుగారి మాటలు గుర్తుంచుకున్నారు. అతిథుల పూజ మొదలుపెట్టారు. ఇద్దరు పోయి బిందెలతో నీళ్ళు తెచ్చి, వాళ్ళ నెత్తిన కుమ్మరించారు. ఆ చలి కాలపు చన్నీళ్ళకి దొంగలు గజగజ వణికారు! మరో ఇద్దరు అలంకరించటానికి పసుపు, కుంకుమ, గంధం తెచ్చి పూశారు. కళ్ళ నిండా పసుపు, కుంకుమ పడి మండటంతో దొంగలు మూలగటం మొదలుపెట్టారు. శిష్యులు సాంబ్రాణి తెచ్చి ధూపం వేయసాగారు. ఇల్లంతా పొగలు కమ్మి, కిటికీల్లోనించి పొగ బయటకు రావటం మొదలైంది.

ఆ దారిన పోతున్న రాజ భటులు "గురువుగారిల్లు కాలిపోతున్నదిరా" అనుకొని గబగబా తలుపులు తోసుకుని లోపలికి వచ్చారు. శిష్యుల చేతిలో చిత్రహింసలు పడుతున్న వారిని దొంగలుగా గుర్తించారు. వెంటనే వారిని బంధించి రాజుగారి దగ్గరికి తీసుకొని వెళ్ళారు. మరుసటి రోజు వచ్చిన గురువుగారు శిష్యుల అమాయకత్వానికి నవ్వుకొన్నారు. ఇంటిని దొంగలు దోచుకోకుండా కాపాడినందుకు సంతోషించారు. దొంగలను పట్టించిన పరమానందయ్యగారి శిష్యులను రాజుగారు పిలిపించి ఘనంగా సన్మానించారు.

- పరమానందయ్యగారి శిష్యుల కథ

## పదాలు - అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పండితుడు | = | బాగా చదువుకున్నవాడు అన్నీ తెలిసినవాడు | అతిథులు | = | అనుకోకుండా ఇంటికి వచ్చేవారు |
| జనులు | = | ప్రజలు | మర్యాద | = | గౌరవం |
| అమాయకత్వం | = | తెలియనితనం | అలికిడి | = | శబ్దం |
| పొరుగూరు | = | పక్కఊరు | కుమ్మరించటం | = | ఒక్కసారిగా పొయ్యటం |
| దంపతులు | = | భార్యాభర్తలు | చిత్రహింసలు | = | నానాబాధలు |
| అఘాయిత్యం | = | చేయకూడని పని | బంధించి | = | కట్టివేసి |
| బావురుమను | = | బోరున ఏడవడం | సన్మానించటం | = | గౌరవించడం |
| బిక్కమొహం | = | ఏడుపు మొహం | ఘనంగా | = | గొప్పగా |

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పాఠంలోని చిత్రాల గురించి మాట్లాడండి.
2. పాఠంలో మీకు బాగా నచ్చిన సన్నివేశం గురించి మాట్లాడండి.
3. పరమానందయ్య శిష్యులు ఎలాంటివారో చెప్పండి.
4. మీకు తెలిసిన ఏదైనా హాస్యకథను చెప్పండి.



ఈ మాసపు పాట

# రేలా... రేలా...

- జానపద గేయం



పః రేలా రేలా రేలా రేలా రేలారె
రేలా రేలా రేలా రేలా రేలారె
అడవి తల్లికి దండాలో - మా తల్లి అడవికి దండాలో...
అడవి చల్లంగుంటె - అన్నానికి కొదవే లేదు.
పంట ఇంటికొస్తే పండుగ చేద్దాము.

చరణంః కొండలనుండి కోనలనుండి
గోదారమ్మ పరుగులు చూడు
గోదారమ్మ పరుగులు చూడు

ఒంపులు తిరుగుతు ఒయ్యారంగా
పెనుగంగమ్మ ఉరకలు చూడు
పెనుగంగమ్మ ఉరకలు చూడు

ఏటిలోన ఊట చూడు
నీటిలోన సుడులు చూడు
అందరికీ అందగనిలిచె
అడవితల్లి అందం చూడు ॥ రేలా ॥

చరణంః కిల కిల కిలకిల కిలకిల
రామచిలుకల పలుకులు చూడు
రామచిలుకల పలుకులు చూడు
కుహూ కుహూ కుహూ కుహూ
కోయిలమ్మల పాటలు చూడు
కోయిలమ్మల పాటలు చూడు
పావురాల జంట చూడు
పాలపిట్ట పాట చూడు
అందరికీ అందగ నిలిచె
అడవితల్లి అందం చూడు ॥ రేలా ॥

ఈ మాసపు కథ

# జింక

–ఈసఫ్ కథ

జింక ఒకటి నీళ్లు తాగడానికి సెలయేటి దగ్గరికి వెళ్లింది. నీళ్లలో తన ప్రతిబింబం చూసుకుంది. తన కొమ్ములు ఎంత పెద్దవో, ఎంత బాగా ఎదుగుతున్నాయో చూసి మురిసిపోయింది. తర్వాత కాళ్లు చూసుకుంది.

“ప్చ్.. నా కాళ్ళు మాత్రం చీపురు పుల్లల్లా ఉన్నాయి, ఏం బాగా లేవు” అనుకుంది.

ఇంతలో హఠాత్తుగా ఒక సింహం తన మీదకు దూకబోవటం చూసింది. జింక భయంతో రివ్వున దూసుకుపోయింది. అది అలా పారిపోతూ పారిపోతూ అడవిలో చెట్ల గుబురుల్లోకి వెళ్ళిపోయింది. దాని అందమైన కొమ్ములు కొమ్మలకు తగులుకుని ఇరుక్కుపోయాయి. సింహం దగ్గరికి వచ్చేస్తోంది. జింక కొమ్ములు వదిలించుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసింది. అదృష్టవశాత్తు సింహం మీదపడే లోపలే కొమ్ములు బయటపడ్డాయి. బతుకు జీవుడా అని జింక వేగంగా పారిపోయింది.

మళ్ళీ సెలయేటి దగ్గరికి వెళ్ళి “ఎంత దద్దమ్మను నేను! బాగా లేవు అనుకున్న పుల్లల్లాంటి కాళ్ళు నన్ను కాపాడాయి. నేను మురిసిపోయిన కొమ్ములు నాకు ప్రాణం మీదికి తెచ్చిపెట్టాయి.” అనుకుంది.



G9M9U3

ఈసఫ్ కథలు గ్రీకు పురాణ కథలుగా ప్రసిద్ధి. ఇవి 2500 సంవత్సరాల నాటివి. ఈ కథలు అన్ని ప్రపంచ భాషలలోకి అనువదించబడ్డాయి.

# 3. మంచి బాలుడు

W3U1F2

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఏయే జంతువులు ఉన్నాయి? ఏం చేస్తున్నాయి?
3. మీరు మీ ఇంట్లో ఎవరెవరికి ఏవిధంగా సహాయం చేస్తారో చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

_______________ _______________ _______________

_______________ _______________ _______________

# మంచి బాలుడు



తళతళ మిల మిల మెరుపులు మెరసి
హోరున, జోరున వర్షం కురిసి
వీధుల్లో కాల్వలు కట్టాయి
కాల్వల నిండా నీళ్లొచ్చాయి

చెప్పులు తడిసీ బట్టలు తడిసీ
చిందే నీళ్ళకు, బురదకు జడిసీ
జనులు మెల్లగా పోతున్నారు
లేకుంటే జారే పడతారు

ఆ త్రోవను పాపం ఒక ముసలమ్మ
కాటికి కాళ్ళు చాచినట్లున్నది
గడగడ వణికీ, తడ బడి తొణికీ
అడుగులు లెక్కిడుతూ పోతున్నది

మెదలక ఎవరి త్రోవనే వారు
పిన్నలు పెద్దలు పోతున్నారు
వణికే తొణికే ఆ ముసలమ్మకు
ఎవ్వరు సాయం చేసేవారు?

ఇంతలోన దగ్గరలో ఒక బడి
వదలి పెట్టగా పిల్లలు వడి వడి
కేకలు వేస్తూ పరుగులు తీస్తూ
వచ్చారెంతో సందడి చేస్తూ

కిలకిలలాడే, ఆడే, పాడే
బాలుర అడుగులు ఆనవు భూమిని
వారు అసలు చూచారో, లేదో
గడగడ వణికే ముదుసలి ఆమెను

కానీ వారిలో ఒక్క బాలుడా
ముదుసలి అవ్వను చూచి, జాలిగొని
చేయి బట్టి కొనిపోయాడామెను
విడిచి వచ్చినాడామె భవనమున

తిరిగి వచ్చి తన తోటి వారితో
అన్నాడాతడు – "స్నేహితులారా!
ఆ ముసలమ్మ కూడ మరి యొకరికి
అమ్మే అని ఆలోచించారా?

మరి మాయమ్మ కూడ ముదుసలియై
నే దూరానెచటో ఉన్నప్పుడు,
అవసర మందు ఆదుకొని దయతో
సాయం చేయొద్దా మరి ఒక్కడు?"

ఇది విని ప్రతి బాలుడు తన మనమున
సిగ్గు జెంది అనుకొన్నాడిట్లని
"దుర్బలులకు సాయం చేయని యెడ
కొరగా దెందుకు మనుజుని మనుగడ"





## సారాంశం

ఒకరోజు జోరున వాన కురుస్తున్నది. నేలంతా బురదగా మారింది. ఆ జోరు వానలో ఒక ముసలమ్మ గడగడ వణుకుతూ నడుస్తున్నది. ఆమె అడుగులు తడబడుతున్నాయి. ఆమెను ఎవరూ పట్టించుకోవటం లేదు. ఆ సమయంలో బడి వదిలారు. పిల్లలు సందడి చేస్తూ బయటికి వచ్చారు. ఆనందంగా గెంతులు వేస్తూ వెళ్తున్నారు. ముసలమ్మను చూసిన ఒక పిల్లవాడు నేరుగా ఆమె వద్దకు వెళ్ళాడు. చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు. ఆమెను వాళ్ళ ఇంటిదగ్గర దిగబెట్టి వచ్చాడు. అప్పుడు అవ్వ ఆ అబ్బాయిని దీవించింది. ఆ అబ్బాయి స్నేహితుల దగ్గరకు తిరిగి వచ్చాడు. "అమ్మ ఎవరికైనా అమ్మే" అన్నాడు. ఏదో ఒకరోజు మా అమ్మకు కూడా ఎవరో ఒకరు సాయం చెయ్యాలి గదా! అన్నాడు. పిల్లలందరికి అతని మాటలు నచ్చాయి. ముసలమ్మకు సాయం చేయనందుకు వారంతా సిగ్గుపడ్డారు. కష్టాలలో ఉన్నవారికి సాయం చెయ్యని మనిషి జీవితం వ్యర్థం అని వారు తెలుసుకున్నారు.

## పదాలు - అర్థాలు

| | | |
|---|---|---|
| వీధులు | = | బజారులు |
| జడిసి | = | భయపడి |
| జనులు | = | ప్రజలు, జనం |
| త్రోవ | = | దారి |
| వడి | = | వేగం |
| సాయం | = | సహాయం |
| ముదుసలి | = | ముసలి |
| జాలి | = | దయ |
| కొనిపోవు | = | తీసుకుపోవు |
| మనము | = | మనస్సు |
| దుర్బలులు | = | బలం లేనివారు |
| మనుజుడు | = | మనిషి |
| మనుగడ | = | జీవనం, జీవితం |

## కవి పరిచయం

**ఆలూరి బైరాగి** (5.11.1925 - 9.9.1978)



20వ శతాబ్దపు అగ్రశ్రేణి తెలుగు కవుల్లో ఒకరు. మానవుడి అస్తిత్వ వేదనని కవిత్వంగా వెలువరించారు. 'చీకటిమేడలు', 'నూతిలో గొంతుకలు', 'ఆగమగీతి', 'దివ్యభవనం' ఆయన ప్రసిద్ధ రచనలు. బాలల కోసం చక్కటి గేయ కథలు రచించారు. కేంద్రసాహిత్య అకాడమి పురస్కారం పొందారు.

## ఇవి చేయండి

### వినడం – ఆలోచించి మాట్లాడటం



1. గేయాన్ని అభినయం చేస్తూ పాడండి.
2. గేయ కథలో బాలుడు ముసలమ్మకు సహాయం చేశాడు గదా! మీరెప్పుడైనా ఎవరికైనా అటువంటి సహాయం చేశారా? చెప్పండి.
3. గేయ కథను మీ సొంత మాటల్లో చెప్పండి?

### చదవడం – వ్యక్తపరచడం

**అ) కింది వాక్యాలకు సమాన అర్థాన్నిచ్చే గేయ పాదాలను గేయంలో గుర్తించి, గీత గీయండి.**

1. వీధులన్నీ నీళ్ళతో నిండిపోయాయి.
2. పిల్లల పాదాలు నేలపై ఆనడం లేదు.
3. మనుషులు నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్తున్నారు.
4. సందడి చేస్తూ వచ్చారు.
5. ఇంటి దగ్గర దిగబెట్టి వచ్చాడు.

**ఆ) కింది పేరాను చదవండి. పేరా ఆధారంగా జతపరచి రాయండి.**

జోరున వాన కురిసింది. నేలంతా బురదగా వుంది. ముసలమ్మ వణుకుతూ నడుస్తున్నది. ఒక పిల్లవాడు ఆమెను చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు. అందరూ అతడిని అభినందించారు.

| | | |
|---|---|---|
| 1. | జోరున | గడగడ వణికింది |
| 2. | నేలంతా | వాన కురిసింది |
| 3. | ముసలమ్మ | బురదగా మారింది |
| 4. | పిల్లవాడు | అభినందించారు |
| 5. | అందరూ | చేయిపట్టుకొని నడిపించాడు |



**ఉదా॥** 1. జోరున వాన కురిసింది.

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

ఇ) కింది కథ చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఒకరోజు కాకికి దాహం వేసింది. పెరట్లో ఓ నీళ్ళ కుండ కనిపించింది. కాని అందులో నీళ్ళు అడుగున ఉన్నాయి. అవి కాకికి అందడం లేదు. కుండలో కొన్ని గులక రాళ్ళు వేసింది కాకి. అప్పుడు నీళ్ళు పైకి వచ్చాయి. కాకి ఆ నీళ్ళు తాగింది. హాయిగా ఎగిరిపోయింది.

1. కాకికి నీటికుండ ఎక్కడ కనిపించింది?

జ. ______________________________

2. కాకికి కుండలోని నీరు ఎందుకు అందలేదు?

జ. ______________________________

3. కాకి కుండలోని నీరు పైకి రావడానికి ఏం చేసింది?

జ. ______________________________



## పదజాలం

అ) పాఠంలోని జంటపదాలను గుర్తించి రాయండి.

**ఉదా॥** తళతళ __________ __________ __________ __________

ఆ) కింది మాటలు గమనించండి.

**మెరుపు - మెరుపులు**

పై మాటల్లో మొదటిది ఒకటే (ఏకవచనం). అంటే ఒక మెరుపు. రెండో మాట మొదటి దానికి 'లు' చేర్చినది. అంటే ఒకటికంటే ఎక్కువ ఉన్నాయని అర్థం (బహువచనం). కింది పదాలకు బహువచనాలు రాయండి.

| ఏకవచనం | - | బహువచనం | ఏకవచనం | - | బహువచనం |
|---|---|---|---|---|---|
| కేక | - | .......................... | పిల్ల | - | .................... |
| కల | - | .......................... | అడుగు | - | .................... |



## స్వీయరచన

కింది పదాల ఆధారంగా 'వర్షం' కు సంబంధించిన రెండు వాక్యాలు రాయండి.




ఉదా॥ వర్షం జోరుగా కురిసింది.

1. ..............................................

2. ..............................................

## సృజనాత్మకత

సాయం చేసిన పిల్లవాడికి అవ్వ మూడు బహుమతులు ఇచ్చింది అనుకోండి. ఆ తరువాత ఏం జరిగి ఉంటుందో చిత్రాలు చూసి కథ చెప్పండి. సొంత మాటల్లో రాయండి.

1. 

అవ్వ బాలుడికి లడ్డూ, పూలమొక్క, విసనకర్ర ఇచ్చింది.

2. 

3. 

4. 



## ప్రశంస

గేయంలో బాలుడు ముసలమ్మకు సహాయం చేసి మంచి పని చేశాడు కదా! మీరు ఏ యే మంచి పనులు చేస్తారో చెప్పండి.



## భాషాంశాలు




**అ) కింది వాక్యాలు చదవండి.**

1. తేజ బడికి వెళ్ళాడు.
2. నేను రేపు సినిమాకు వెళ్తాను.
3. మా తోట చాలా అందంగా ఉంటుంది.

పై వాక్యాల చివర చుక్క (.) గుర్తు ఉందికదూ! ఇలా వాక్యం చివరన ఉంచే చుక్క (.) ను వాక్యాంతబిందువు (పూర్ణ విరామం) అంటారు. దీన్ని ఆంగ్లంలో "ఫుల్‌స్టాప్" అంటారు. ఈ పూర్ణ విరామ బిందువు ఉంటే ఆ వాక్యం అక్కడికి పూర్తి అయింది అని అర్థం.

**ఆ) కింది పేరా చదవండి. పూర్ణవిరామాన్ని సరైన చోట ఉంచండి.**

ఒక అడవిలో కుందేలు ఉంది అది ఆడుకుంటూ కాలుజారి పడింది దాని కాలికి దెబ్బతగిలింది  కదలలేక ఏడ్చింది కోతి వచ్చింది కుందేలును ఆసుపత్రికి తీసుకొని పోయింది




**ఇ) కింది వాక్యాలను చదవండి. పదాలమధ్య ఉన్న గుర్తును గమనించండి.**

1. తోటలో జామ చెట్లు, సపోట చెట్లు, నారింజ చెట్లు, మామిడిచెట్లు ఉన్నాయి.
2. రాము, అంజి, జగ్గు మంచి స్నేహితులు.

పై వాక్యాలు చదివేటపుడు కొన్ని చోట్ల కొద్దిగా ఆపి చదువుతాం కదా! అలా ఆపి చదవటాన్ని స్వల్ప విరామం అంటారు. అలా స్వల్ప విరామం ఇచ్చే చోట గుర్తు **,** ఉంది కదూ! దీన్ని స్వల్ప విరామచిహ్నం అంటారు. ఆంగ్లంలో 'కామా' అంటారు

**ఈ) కింది పేరాను చదవండి. స్వల్ప విరామ చిహ్నాన్ని (కామాను) సరైన చోట ఉంచండి.**

ఒక చెరువులో కప్పలు చేపలు తామరపూలు ఉన్నాయి. అక్కడికి జయ జలజ రాకేష్ వెళ్ళారు. తామర పూలను చూసి ఆనందించారు.

ఈ మాసపు పాట

# కలపండి చేయి చేయి



పు॥ కలపండి చేయి చేయి కలపండి
పదిమంది భుజం భుజం కలపండి
చేయి చేయి కలపండి.

చ॥ కొండరాళ్ళు పగులగొట్టి కోన చదును చేద్దాం
కోన వెంట దారితీసి రాదారులు వేద్దాం
కొండరాళ్ళు పగులగొట్టి కోన చదును చేద్దాం
కోన వెంట దారితీసి గోదారులు వేద్దాం
కొండ కోన లొంగ దీసి కొల్లలు పండిద్దాం
॥ కలపండి ॥

చ॥ పాడుకుంటు పనిచేస్తే పదిమందికి లాహిరి
ఆడుకుంటు పనిచేస్తే అనిపించదు చాకిరి
పాడుకుంటు పనిచేస్తే పదిమందికి లాహిరి
ఆడుకుంటు పనిచేస్తే అనిపించదు చాకిరి
కలకత్తా కాశ్మీరం కాశీ కన్యాకుమారి
కలిపేస్తాం రైలుదారి కానకోన రహదారి
॥ కలపండి ॥

## కవి పరిచయం



**దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి** (1.11.1897 – 24.2.1980)

ఆధునిక తెలుగు కవిత్వంలో భావకవిత్వ యుగానికి తలుపులు తెరిచారు. అచ్చమైన తెలుగు కవి. అక్షర రమ్యత, భావనా సౌకుమార్యం, శబ్ద సంస్కారం కృష్ణశాస్త్రి కవిత్వ లక్షణాలు. అందుకనే వారి కవిత్వాన్ని శ్రీశ్రీ ఇక్షు సముద్రంతో పోల్చారు. 'కృష్ణపక్షం', 'ఊర్వశి', 'ప్రవాసము' వీరి ప్రసిద్ధ రచనలు. పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు.

ఈ మాసపు కథ

# బావిలో నీళ్ళు

అక్బర్ - బీర్బల్ కథ

అక్బర్ ఆస్థానంలో బీర్బల్ అనే మంత్రి ఉండేవాడు. ఆయన ఏ సమస్యనైనా తన తెలివితేటలతో సులువుగా పరిష్కరించేవాడు.

ఆ రాజ్యంలో ఒక జమీందారు ఉన్నాడు. అతను రైతుకి ఒక బావి అమ్మాడు. ఆ రైతు బావిలో నీళ్ళు తోడుకోవడానికి వెళ్ళాడు. అప్పుడు జమీందారు రైతుని ఆపాడు. “నేను నీకు బావిని అమ్మాను కానీ, అందులోని నీళ్ళు అమ్మలేదు. అవి నావి. ఆ నీళ్ళు కావాలంటే తగిన ధనం ఇచ్చి తోడుకో!” అన్నాడు.

రైతుకి కోపం వచ్చింది. వారిద్దరి మధ్య గొడవ మొదలైంది. న్యాయం కోసం అక్బర్ ఆస్థానానికి వెళ్ళారు. అక్బర్ వారు చెప్పినదంతా విని బీర్బల్ వైపు చూశాడు. సమస్యను పరిష్కరించమన్నాడు.

బీర్బల్ కొద్దిసేపు ఆలోచించాడు. జమీందారు వైపు చూసి ఇలా అన్నాడు “సరే నువ్వు బావి ఒక్కటే అమ్మావు, నీళ్ళు అమ్మలేదు కదా!” జమీందారు సంతోషంగా “అవును” అన్నాడు. బీర్బల్ అడిగాడు “బావి రైతుదేనా?” జమీందారు “అవును” అన్నాడు.

“సరే, రైతు బావిలో నీ నీళ్లు ఉన్నాయి. వెంటనే బావిలోని నీళ్ళన్నీ తోడుకొని వెళ్ళిపో లేదా నీళ్ళు పెట్టుకున్నందుకు రైతుకు అద్దె చెల్లించు” అని తీర్మానించాడు.

జమీందారు ముఖం పాలిపోయింది. చేసిన తప్పుకు తలదించుకున్నాడు. రైతుని మోసం చేయాలనుకున్నందుకు తనను క్షమించమని అక్బర్ పాదుషాని వేడుకున్నాడు. రైతు సంతోషించాడు. అక్బర్ బీర్బల్‌ని అభినందించాడు.



# 4. నా బాల్యం

Z2Z8L1

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు. ఏమేం చేస్తున్నారు.
3. మీరు ఇలాంటి సన్నివేశాలు ఎప్పుడైనా చూశారా! దాని గురించి మాట్లాడండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

_______________ _______________ _______________

_______________ _______________ _______________

# నా బాల్యం

పొన్నెకల్లు తూర్పు వీధిలో ముసల్మానుల పందిరిగుంజ కూడా పాట పాడుతుందని పేరు. నేను ఆ పందిరి కింద పుట్టాను. నేను పుట్టగానే "అబ్దుల్ అజీజ్" అని పిలిచారట మా గారపాడు తాత. మా నాన్నకు ఆ పేరు నచ్చలేదు. "నాజర్" అని పిలవాలని ఆయన ఆశ.

మా గారపాడు మామలూ, అత్తలూ నన్ను "అబ్దుల్ అజీజ్" అనీ, పొన్నెకల్లు పెదనాన్నలు, చిన్నాన్నలు, అమ్మలూ, అక్కలూ "నాజరూ" అని పిలుస్తూ వచ్చారు. నేను తప్పటడుగులు వేస్తూనే వచ్చీరాని మాటలతో

"హ... అదిగో లేడీ
పరిగెడుతోంది
లేడి బోయెరా
హ... బాణమేయరా" అని పాడుతూ ఎగిరి గంతులేసేవాడినట. గేదె, దున్న తోక వెంట్రుకలు పీక్కొచ్చి, గడ్డాలూ, మీసాలు, బొట్లు పెట్టి

"నేనే బ్రహ్మనురా
పామరులారా
ఓ జనులారా
నేనే బ్రహ్మనురా" అని కూనిరాగాలు తీస్తుండే వాడిని.



అమ్మా నాన్న ఆరుగాలం ఎండనకా, వాననకా, అలుపు సొలుపు లేకుండా కష్టపడేవారు. మా అమ్మ చారెడు గింజలు దంచి, వండి నాకూ మాచెల్లికీ పెట్టడం, మళ్ళీ అంతా పనులకు పోవడం దినచర్యగా జరుగుతుండేది.

నాకు బడిలో వేసే వయసు వచ్చింది. ఎలాగో శ్రమపడి కొత్తలాగూ, కొత్తచొక్కా కుట్టించాడు మా నాన్న. చదువు మూడోనేత్రమనీ కొబ్బరికాయ, ఆకులూ, వక్కలూ పావలా గురుదక్షిణ గురువుగారికిచ్చి నన్ను వీధి బడిలో అప్పగించాడు మా నాన్న.

మధ్యాహ్నం బడినుండి ఇంటికి వెళ్ళగానే "గింజలు తీసుకొని యింకా మీ నాన్న యింటికి రాలేదు నాయనా! ఇంకా వండలేదు.సాయంకాలం పంతులు గార్ని అడిగి పెందలకడ రా అయ్యా!" అని అమ్మ పాలో, పెరుగో, చల్లో తాగడానికి ఇచ్చేది.

నేను తాగి మూతి తుడుచుకొని "సజ్జ జొన్నలు లేవు గానీ చల్ల తాగి చదువుకోరా" అని పాడుకుంటూ పోయేవాణ్ణి.



హార్మోనిస్టు ఖాదర్ ఒకరోజు మా ఇంటికొచ్చి, మస్తాన్ గారూ మన కుర్రోడు మంచి తెలివి కలవాడు. శ్రుతి, లయ, గానం, మంచి కంఠం కలవాడు. నాతో పంపండి. చదువు, సంగీతం నేర్పించి గొప్పవాణ్ణి చేస్తానన్నాడు. మా నాన్న సరేనన్నాడు.

గోగుపుల్ల గొట్టంతో నీళ్ళ చెంబులో వూదిస్తూ, శ్రుతి గుక్క నేర్పించేవాడు. ఏడ్వడం, నవ్వడం, కోపంగా మాట్లాడడం, చూడడం, మూతి ముడవడం, కళ్ళురమడం లాంటివి నేర్పేవాడు. కళ్ళలో కొబ్బరి నూనె వేసి, లైటు వంక చూసి, నీరు కారుతుంటే ఏడుపు డైలాగులు చెప్పించేవాడు.

పాఠశాల వార్షికోత్సవం వచ్చింది. "ద్రోణ విజయం" అనే చిన్న నాటిక ఆడాము. నేను ద్రోణాచార్యులుగా పద్యాలు, పాటలు పాడాను. మా పంతులు గారు నా వీపు తడుతూ బాగా చదువుకోరా మంచి గాయకుడవూ నటుడవూ అవుతావని, ఐదు రూపాయలు, పుస్తకం, పెన్సిలు బహుమతిగా ఇచ్చారు. అలా నా బాల్యం ఆకలితో ఆటలతో పాటలతో గడిచిపోయింది.

## నాజర్ జీవిత విశేషాలు



- షేక్ నాజర్ నిరుపేద ముస్లిం కుటుంబంలో గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో 1920 ఫిబ్రవరి 5వ తేదీన జన్మించారు.
- నాజర్ తండ్రి షేక్ మస్తాన్, తల్లి బీనాబీ.
- తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహంతో ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథ ప్రక్రియకు నాజర్ కొత్త మెరుగులు దిద్దారు.
- పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, బెంగాల్ కరువు వంటి ఇతి వృత్తాలలో సమకాలీన అంశాలు జతచేసి నాజర్ బుర్రకథలు రూపొందించారు.
- నాజర్ చేసిన కృషిని గుర్తించి భారత ప్రభుత్వం 1986లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.
- నాజర్ 1997 ఫిబ్రవరి 22వ తేదీన మరణించారు.

## పదాలు - అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆశ | = | కోరిక | వార్షికోత్సవం | = | సంవత్సరం చివరన జరుపుకునే వేడుక |
| ఆరుగాలం | = | ఏడాది అంతా | గుంజ | = | రాట |
| దినచర్య | = | ప్రతిరోజూ చేసే పనులు | పామరులు | = | చదువుకోనివారు |
| గురుదక్షిణ | = | గురువులకు ఇచ్చే కానుక | | | |

## కవి పరిచయం

షేక్ నాజర్ తన జీవితకథను తానే చెప్పుకున్నట్లుగా అంగడాల రమణమూర్తి అక్షరీకరించారు. స్వీయ చరిత్రాత్మకమైన ఈ కథకు 'పింజారి' అని పేరు పెట్టారు.

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. మీ తరగతిలో బాగా పాటలు పాడే వారి గురించి చెప్పండి.
2. నాజర్ ఏ కళాకారునిగా పేరు పొందాడు?
3. పాఠశాల వార్షికోత్సవంలో మీరు ఏయే ప్రదర్శనలు చేస్తారు?
4. నాజర్ గురించి మీకు తెలిసిన విషయాలు చెప్పండి.



## చదవడం - వ్యక్తపరచడం

అ) కింది పట్టిక చదవండి. పాఠం ఆధారంగా నాజర్‌ను ఎవరు ఎలా పిలిచేవారో తెలుపుతూ వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| 1. గారపాడు తాత<br>2. పెదనాన్నలు, చిన్నాన్నలు<br>3. మామలు, అత్తలు<br>4. నాన్నగారు | అబ్దుల్ అజీజ్ అని<br>నాజర్ అనీ | పిలిచేవాడు<br>పిలిచేవారు |

**ఉదా॥** పెదనాన్నలు, చిన్నాన్నలు నాజర్ అని పిలిచేవారు.

______________________________

______________________________

______________________________

ఆ) కింది పేరాను చదివి ఇ, ఈ ప్రశ్నలకు జవాబులు రాయండి.

హార్మోనిస్టు ఖాదర్ ఒక రోజు మా ఇంటికొచ్చి, మస్తాన్‌గారూ మన కుర్రోడు మంచి తెలివిగలవాడు. శ్రుతి, లయ, గానం, మంచి కంఠం కలవాడు. నాతో పంపండి. చదువు, సంగీతం నేర్పించి గొప్పవాడ్ని చేస్తాను అన్నాడు.

ఇ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. నాజర్ నాన్న పేరేమిటి?

జ. ______________________________

2. "నాతో పంపండి" ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

జ. ______________________________

3. నాజర్ గురించి ఖాదర్ ఏమన్నాడు?

జ. ______________________________



ఈ) కింది వాక్యాలలో తప్పు (✗), ఒప్పు (✓) లను గుర్తించండి?

1. అజీజ్ నాజర్‌కు చదువు, సంగీతం నేర్పుతానన్నాడు. (   )
2. మస్తాన్ కుమారుడు నాజర్. (   )
3. ఖాదర్ వయొలిన్ విద్వాంసుడు. (   )
4. నాజర్ మంచి తెలివిగలవాడు. (   )

ఉ) పిల్లలూ! కొండపల్లి బొమ్మల ఆత్మకథను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

పిల్లలూ! నేను మీ కొండపల్లి బొమ్మను. రంగురంగుల్లో అందంగా ఉంటానని అందరూ నన్ను దాచుకుంటారు. నేను ఏనుగు అంబారీ, దశావతారాలు, తాటిచెట్టు వంటి రూపాలలో ఉంటాను. నన్ను పొణికి కర్రతో తయారుచేస్తారని మీకు తెలుసా! కర్రను బొమ్మగా మలచడంలో ఎంతో కష్టం ఉంటుంది. మా పూర్వికులు రాజస్థాన్ నుండి వచ్చారట. ప్రస్తుతం మేము మన రాష్ట్రంలోని కృష్ణా జిల్లా, కొండపల్లిలో స్థిరపడిపోయాం.

1. కొండపల్లి బొమ్మలు చేసేవారి పూర్వికులు ఎక్కడి నుండి వచ్చారు?

జ. ..........................................................................

2. కొండపల్లి ఏ జిల్లాలో ఉంది?

జ. ..........................................................................

3. కొండపల్లి బొమ్మలను ఏ కర్రతో తయారు చేస్తారు?

జ. ..........................................................................









## పదజాలం

అ) పిల్లలూ! కొండపల్లి బొమ్మ తనను దేనితో తయారుచేస్తారో చెప్పింది కదా! మరి కింది వస్తువులను వేటితో తయారుచేస్తారో జతపరచండి. వాటిని వాక్యాలుగా రాయండి.

| | | |
|---|---|---|
| 1. | కుండ | వెదురు |
| 2. | అద్దం | ఇనుము |
| 3. | బుట్ట | మట్టి |
| 4. | గునపం | గాజు |



**ఉదా॥** 1. కుండలు మట్టితో తయారు చేస్తారు. 2. ______________________

3. ______________________ 4. ______________________

**పిల్లలూ! పాఠంలో ఉన్న కింది పదాలను మన రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇలా కూడా అంటారని తెలుసుకోండి.**

1. గుంజ : రాట, నిట్టాడు, స్తంభం
2. చిన్నాన్న : బాబాయి, పినతండ్రి, చిన్నబ్బ, చిన్నాయన
3. బువ్వ : అన్నం, కూడు, మెతుకులు

**ఉపాధ్యాయులకు సూచన :** ఇలాంటివి మరికొన్ని పదాలను పరిచయం చేయండి.

## స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు సొంత మాటల్లో జవాబులు రాయండి.**

1. 'నాజర్'ను ఎవరెవరు ఎలా పిలుస్తారో తెలుసుకున్నారు గదా! మిమ్మల్ని ఎవరెవరు ఎలా పిలుస్తారో రాయండి.

   నా పేరు ..........................................................

   నన్ను మా అమ్మ .............................. అని పిలుస్తుంది.

   మా నాన్న ..........................................................

   మా ..........................................................

   ..........................................................

2. నాజర్ తన అమ్మా, నాన్నల గురించి ఏం చెప్పారో రాయండి.
3. ఖాదర్, నాజర్‌కు సంగీతం ఎలా నేర్పించాడో రాయండి.

## సృజనాత్మకత

**పిల్లలూ! కింది బుర్రకథను ఉపాధ్యాయుని సహాయంతో నేర్చుకోండి. మీ స్నేహితులతో కలసి ప్రదర్శించండి.**



**పల్లవి :**

వినరా భారత వీరకుమార
విజయం మనదేరా – తందాన తాన
వినరా వీరకుమార
ఝాన్సీలక్ష్మి కథనూ – తందాన తాన

**చరణం :**

చదువులు చక్కగ నేర్చెరా – సై
యుద్ధ విద్యలే నేర్చెరా – సై
శత్రు మూకనే చీల్చెరా – సై
ప్రజలను ప్రేమగ చూసిందా...
వీరనారిగా వెలిసిందా...
భళానంటి భాయి తమ్ముడా
మేల్ భళానోయ్ తందానా...
తరిగిట ఝుంతరి తోం

## ప్రశంస

'నాజర్' బుర్రకథ చెప్పడంలో మంచిపేరు పొందాడుగదా! ఇలాంటి కళలను గురించి తెలుసుకొని తరగతి గదిలో మాట్లాడండి.

## భాషాంశాలు

అ) కింది వాక్యాలను చదవండి. వాక్యం చివర ఉన్న ' ? ' గుర్తును గమనించండి.



1. బాబూ! నీ పేరేమిటి?
2. గీతా! మీ ఊరు ఏది?
3. నీవు ఏ తరగతి చదువుతున్నావు?
4. లతా! నీవు ఎక్కడికి వెళ్తున్నావు?

పై వాక్యాల చివర '?' గుర్తు ఉందికదా! దీనిని 'ప్రశ్నార్థకం' అంటారు. ఈ '?' గుర్తు ఉన్న వాక్యాలను 'ప్రశ్నార్థక వాక్యాలు' అంటారు.

"ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఏమిటి, ఎలా, ఎవరు" ఇలాంటి పదాలను 'ప్రశ్నార్థక పదాలు' అంటారు. ఈ పదాలు వాక్యాలలో వచ్చినపుడు వాక్యానికి ప్రశ్నార్థకం (?) గుర్తు వస్తుంది.

ఆ) కింది పేరాను చదవండి. పేరాలో ఈ ' ! ' గుర్తును గమనించండి.

అబ్బో! జూ ఎంత అందంగా ఉందో! అందులో జిరాఫీ ఎంత ఎత్తుగా ఉందో! అమ్మో! సింహాన్ని చూడగానే ఎంత భయమేసిందో! అలాగే పక్షులను చూడగానే ఎంత ముచ్చట వేసిందో! అని 'జూ' లో చూసిన విశేషాలను కమల వనజతో చెప్పింది.

పై పేరాలో ' ! ' గుర్తును గమనించారు కదూ! ఇది ఆశ్చర్యాన్ని తెలిపేది. ఈ గుర్తునే 'ఆశ్చర్యార్థకం' అంటారు.

ఇ) పై పేరాలో ఆశ్చర్యార్థకం ' ! ' గుర్తు ఉన్న పదాలను గుర్తించి రాయండి.

________ ________ ________

________ ________ ________



ఈ మాసపు పాట

# బంగారు పాపాయి



పll బంగారు పాపాయి బహుమతులు పొందాలి
పాపాయి చదవాలి మా మంచి చదువు ll

చll పలుసీమలకు పోయి, తెలివిగల పాపాయి
కళలన్ని చూపించి ఘనకీర్తి పొందాలి
ఘనకీర్తి పొందాలి ఘనకీర్తి తేవాలి
llబంగారుll

చll మా పాప పలికితే మధువులే కురియాలి
పాపాయి పాడితే పాములే ఆడాలి
ఏ దేశమేజాతి ఎవరింటిదీ పాప ?
ఎవ్వరీ పాపాయి అని ఎల్లరడగాలి
llబంగారుll

చll తెనుగుదేశము నాది, తెనుగుపాపను నేను
అని పాప జగమంతా చాటి వెలయించాలి
మా నోములపుడు మా బాగా ఫలియించాలి
llబంగారుll

## కవి పరిచయం



**మంచాళ జగన్నాథరావు** (1921-1985)

మంచాళ జగన్నాథరావు కవి, సంగీత విద్వాంసులు. ప్రసిద్ధ వాగ్గేయకారుల కృతులకు స్వర రచన చేసారు.



ఈ మాసపు కథ

# బంగారు మొలక

అనగనగా ఒక రాజు. ఆ రాజు ప్రజలను చక్కగా పరిపాలించేవాడు. సమయం దొరికినప్పుడల్లా రాజ్యంలో పర్యటించేవాడు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొనేవాడు. ఎప్పటిలానే ఒకరోజు రాజు పర్యటనకు బయలుదేరాడు. ఒక గ్రామం పొలిమేరలో రాజుకి మామిడి మొక్కతో ఒక ముసలివాడు కనిపించాడు. రాజు ఆ వృద్ధుడిని గమనిస్తున్నాడు. అతను మామిడి మొక్కను నాటి, దానికి నీరు పోయసాగాడు.

రాజు మనసులో ఒక ఆలోచన మెదిలింది. ఈ మొక్క ఎప్పుడు చెట్టవుతుంది? కాయలు కాస్తుంది? ఈ ముసలివాడు ఎప్పుడు వాటిని తింటాడు? రాజుకు నవ్వు కూడా వచ్చింది. తాతను అడిగాడు.

"తాతా నీవు ఎంత అమాయకుడివి. ఇప్పుడు మామిడిమొక్క నాటుతున్నావు. ఇది పెరగాలి. పెద్దదవ్వాలి. దానికి కాయలు కాయాలి. ఇది ఎప్పటికి జరిగే పని? అప్పటిదాకా నీవు బతికిఉంటావా?"

రాజు మాటలు విని ముసలివాడు బోసినోటితో నవ్వాడు. "రాజా! ఈ మొక్క నాటేది నాకోసం కాదు. అప్పటివరకు బతికి ఉండనని నాకు తెలుసు. ఇది పెద్దదయి కాయలు కాస్తే నా కొడుకు తింటాడు. నా కూతురు తింటుంది. నా మనుమలు తింటారు. వారి పిల్లలు తింటారు. జనం తింటారు.

ఎన్నడో మన తాతలు నాటిన మొక్కలే ఇప్పటికి చెట్లయి ఫలాలు ఇస్తున్నాయి. వాటినే మనం తింటున్నాంకదా! ఏపని అయినా మనకోసమే చేయవలసిన పనిలేదు. రేపటి కోసం కూడా చేయాలి. ఎవరికోసం వారు ఆలోచించుకుంటే ఈ లోకం ఇంత దూరం వచ్చేదా! ఇంత అభివృద్ధి ఉండేదా!" అన్నాడు ముసలివాడు.



"తాత మంచిమాట చెప్పాడు. తాత మనసు చాలా మంచిది" అనుకుని రాజు ముసలివాడికి పాతిక బంగారు నాణేలు అందించాడు. తాత ముఖం ఆనందంతో వికసించింది.

"చూశావా! రాజా! ఈ మొక్క నాటినరోజే బంగారు కాసులు కాసింది" అంటూ తాత సంబర పడిపోయాడు. అతని సంబరం చూసి రాజు కూడా ఆనందించాడు.

Y6M4A5

# 5. పొడుపు - విడుపు

B5C1D7

చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఏయే జంతువులు ఉన్నాయి? ఏం చేస్తున్నాయి?
3. కుందేలు ప్రశ్నకు మీరైతే ఏం జవాబు చెబుతారు?

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

______________ ______________ ______________

______________ ______________ ______________

# పొడుపు - విడుపు



వేసవి సెలవుల్లో గిరి, సూరి వాళ్ళ మామయ్య గారి ఊరు వెళ్ళారు. రోజంతా సీతి, వెంకిలతో తోటలో సరదాగా గడిపారు. దీపాలు పెట్టే సమయానికి ఇంటికి వచ్చారు. అందరూ కలిసి భోజనం చేశారు. మామయ్య కుర్చీలో కూర్చొని దినపత్రిక చదవసాగాడు. సూరి అన్నయ్య గిరి వసారాలో చందమామ కథల పుస్తకాన్ని చదువుకుంటున్నాడు. సూరి, సీతి, వెంకి నడవలోని మంచం మీద పడుకున్నారు. వాళ్ళకు నిద్ర పట్టలేదు. వాళ్ళు ఇలా మాట్లాడుకోసాగారు.

**సూరి** : సీతి, వెంకి నేనొక కథ చెబుతాను వింటారా !

**వెంకి** : ఏం కథ చెబుతావు ?

**సీతి** : ఎప్పుడూ కథలేనా ? ఇంకేమైనా చెప్పు.

**సూరి** : అయితే పొడుపు కథలు చెప్పుకుందామా?

**సీతి** : ఆ... ఆ... పొడుపు కథలే! చెప్పుకుందాం.

**వెంకి** : కథ చెబుతానన్నావు?

**సూరి** : ఇదీ కథ లాంటిదే. తమాషాగా ఉంటుంది. విను.

**సీతి** : అయితే పొడుపు కథను నేను మొదలుపెట్టనా?

**సూరి** : సరే ! మొదలుపెట్టు

**సీతి** : తీసే కొద్దీ పెరిగేదేమిటి?

**సూరి** : చెప్పనా! చెప్పనా?... నుయ్యి... అవునా?



సీత : కాదు. నేను చెప్పనా...
చెప్పేస్తున్నా... గొయ్యి



వెంకి : అవును గొయ్యే.
సూరి : ఆ! "నుయ్యి" మాత్రం పెరగదా ఏమిటి?
సీత : సరే ఈసారి నువ్వు పొడుపు కథ పొడు, చూద్దాం.
సూరి : "వెండి గొలుసు వెయ్యడమే గాని, తియ్యలేము" ఏమిటో చెప్పుకో!
సీత : ఏంటబ్బా!
వెంకి : నేను చెప్పనా?... హారం కదూ!...
సూరి : కాదు... నువ్వు చెప్పు సీత.
సీత : ఆ! గోడ కదూ!
సూరి : కాదు... కాదు... ముగ్గులు.
సీత : అదెట్లా?
సూరి : ముగ్గును వెయ్యగలం గానీ, తియ్యగలవేమిటి? ముగ్గులు వెండి గొలుసుల్లా ఉంటాయి కదా!
సీత : ఈసారి నేనొక పొడుపు కథ పొడవనా! నూరు చిలకలకు ఒకటే ముక్కు ... ఏమిటో చెప్పుకోండి?
వెంకి : ఉల్లిపాయ... కదూ!
సూరి : ఉల్లిపాయకు ముక్కు ఉంటుందా!



సీత : నేనే చెబుతాను... పళ్ళ గుత్తి...
సూరి : పళ్ళ గుత్తి అయితే, ముక్కు ఏదమ్మా!
సీత : పళ్ళ గుత్తిలో ఉండే కాడే ముక్కు.
వెంకి : ఈసారి నేనొక పొడుపు కథ పొడుస్తాను... మీరు విప్పండి. చూద్దాం.
సూరి : సరే! విప్పుతాం. పొడు.
వెంకి : పచ్చ చొక్కా వాడు చొక్కా విప్పుకొని నూతిలో పడ్డాడు - దీన్ని విప్పండి.
సీత : జామ పండు కదూ!



సూరి : జామ పండు నూతిలో పడుతుందా! ఏమిటి?
సీత : నూతి దగ్గర జామ చెట్టు ఉంటే పడదా?
వెంకి : సరే! నువ్వు చెప్పు సూరి!
సూరి : అది... అరటిపండు.
సీత : అదెలా!
సూరి : అరటిపండు తొక్క తీస్తారు. నోట్లో వేసుకుంటారు.
సీత : ఓహో! నోరు 'నుయ్యి' అన్నమాట.
వెంకి : అవును.
సూరి : నేను మరొక్కటి పొడుస్తాను. వినండి మరి... ఇంట్లో కలి... ఒంట్లో కలి... ఏమిటో చెప్పుకోండి.

వెంకి : ముందు నువ్వు ఒకటి విప్పు ... మిగతావి మేం చెబుతాం.
సూరి : ఇంట్లో కలి ... అంటే 'రోకలి'. ఇప్పుడు చెప్పుకోండి.
సీతి : ఒంట్లో కలి ... అంటే ఆకలి కదూ!
సూరి : సరే! సరే! బాగానే చెప్పారు. ఇప్పుడు మరో ఆట ఆడుకుందామా! గొలుసుకట్టు ఆట. ఇది ఇంకా బాగుంటుంది.
వెంకి : సరే! మొదలుపెట్టు.
సూరి : నేను ప్రశ్న వేస్తాను మీరు సమాధానం చెప్పాలి.
సీతి : సరే! అలాగే
సూరి : నువ్వు ఎక్కడికెళ్ళావు?
ఏటికి
ఏ ఏరు?
పాలేరు
ఏ పాలు
మేక పాలు
ఏ మేక?
కొమ్మేక.
ఏ కొమ్ము
................
................



ఇంతలో అమ్మ పడుకోమని కేకేసింది. ముగ్గురూ నిద్రలోకి జారుకున్నారు. పిల్లలూ! సూరి, సీతి, వెంకి ఆడిన గొలుసుకట్టు ఆటను మీరు కొనసాగించండి, మరి!

## పదాలు - అర్థాలు

నుయ్యి = బావి | ప్రారంభించు = మొదలుపెట్టు | ఏరు = నది

## కవి పరిచయం

**చింతా దీక్షితులు** (25.8.1891– 25.8.1960)



కవి, కథకులు, విద్యావేత్త. తెలుగులో బాలసాహిత్యానికి తొలితరం మార్గదర్శకుల్లో ముఖ్యులు. గిరిజనులు, సంచార జాతుల గురించి తెలుగులో కథలు రాసిన తొలి రచయిత. 'ఏకాదశి', 'శబరి', 'వటీరావు కథలు', 'లక్కపిడతలు' ఆయన రచనలు. జానపద గేయాలు సేకరించారు.

# ఇవి చేయండి



## వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పాఠంలోని చిత్రాలలో ఎవరెవరు ఉన్నారో చెప్పండి.
2. ఈ పాఠంలోని సంభాషణలు ఎవరెవరి మధ్య జరిగాయో దేని గురించి జరిగాయో చెప్పండి.
3. మీ పెద్దల దగ్గర పొడుపు కథలు ఎప్పుడైనా విన్నారా? అవేమిటో మీకు తెలిసినవి చెప్పండి.
4. పాఠంలో అరటి పండు, జామపండు లాంటి పండ్లు వచ్చాయి. మీకు ఏఏ పండ్లంటే ఇష్టమో చెప్పండి.



## చదవడం - వ్యక్తపరచడం

అ) పాఠం ఆధారంగా ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారో రాయండి.

1. "ఎప్పుడూ కథలేనా! ఇంకేమైనా చెప్పు"

జ. ______________________________

2. "సరే! మొదలుపెట్టు."

జ. ______________________________

3. "ఆ! ఉల్లిపాయకదూ!"

జ. ______________________________

4. "ఓహో! నోరు నుయ్యి అన్నమాట."

జ. ______________________________

ఆ) కింది కథను చదవండి. పొడుపుకు విడుపు చెప్పండి.

కుందేలు నక్కబావ పెండ్లికి బయలుదేరింది. దారిలో కుందేలుకు దాహం వేసింది. నీటిని వెతుకుతూ వాగు చేరింది. నీరు తాగబోయింది. ఇంతలో ఒక పులి వచ్చింది. "ఆగు! ఈ వాగు నాది! నువ్వు నీళ్ళు తాగాలంటే నా ప్రశ్నలకు జవాబులు చెప్పాలి. చెప్పలేకపోతే నిన్ను తిని నా ఆకలి తీర్చుకుంటాను" అంది. కుందేలు సరే అంది.



తెల్లని పొలంలో
నల్లని విత్తనాలు
చేత్తో చల్లుతారు
నోటితో ఏరుతారు





చెయ్యని కుండ
పొయ్యని నీళ్ళు
వెయ్యని సున్నం
తియ్యగనుండు





పైనొక పలక
కిందొక పలక
పలకల నడుమ
మెలికల గిలక





అంతులేని చెట్టుకు
అరవై కొమ్మలు
కొమ్మ కొమ్మకు కోటిపువ్వులు
పువ్వుల్లో రెండే కాయలు



ఇలా పులి అడిగిన అన్ని ప్రశ్నలకూ కుందేలు జవాబులు చెప్పింది. హాయిగా నీరు తాగి వెళ్ళిపోయింది.

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కుందేలు ఎక్కడికి బయలుదేరింది?

జ. ______________________________

2. కుందేలు వాగు దగ్గరకు ఎందుకు వెళ్ళింది ?

జ. ______________________________

3. పై కథలో పూర్ణవిరామానికి (.) ముందున్న పదాలు రాయండి.

జ. ______________________________

______________________________

4. పై కథలో ద్విత్వాక్షరాలున్న పదాలు రాయండి.

జ. ______________________________

______________________________



## పదజాలం

అ) పాఠంలో ఆకలి - రోకలి వంటి ప్రాస పదాలు ఉన్నాయి కదా! అలాంటివే మరికొన్ని కింది పట్టికల్లో రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. గెలుపు | 2. బరువు | 3. తెలుగు | 4. హారము |
| తెలుపు | ________ | ________ | ________ |
| 5. చినుకు | 6. పెరుగు | 7. పలుకు | 8. చిలక |
| ________ | ________ | ________ | ________ |

ఆ) కింది వరుసలలో సంబంధం లేని పదాన్ని గుర్తించి దానికి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా॥ | 1. | పుస్తకం | పెన్సిలు | బలపం | (జామపండు) |
| | 2. | చింతపండు | బొప్పాయి పండు | దానిమ్మపండు | అరటిపండు |
| | 3. | రామచిలుక | ఏనుగు | పిచ్చుక | నెమలి |
| | 4. | ఆవు | మేక | ఎద్దు | బాతు |
| | 5. | బెండకాయ | తోటకూర | గోంగూర | పాలకూర |
| | 6. | వేపచెట్టు | మర్రిచెట్టు | బచ్చలితీగ | రావిచెట్టు |

ఇ) కింది ఆధారాలను బట్టి 'లు' తో అంతమయ్యే పదాలు రాయండి. అలాంటివి మరికొన్ని తయారు చేయండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | వినడానికి ఉపయోగపడేవి | ఉదా: చె | వు | లు |
| 2. | నిద్రలో వచ్చేవి | | | లు |
| 3. | వేసవిలో వచ్చేవి | | | లు |
| 4. | పక్షులకు ఉండేవి | | | లు |
| 5. | పిల్లలకు ఇష్టమైనవి | | | లు |
| 6 | ............................ | | | లు |
| 6 | ............................ | | | లు |





## స్వీయరచన

అ) కింది ఆధారాలతో నీటి వల్ల కలిగే ప్రయోజనాలు రాయండి.






___________________________________________

___________________________________________

___________________________________________

**ఆ) కింది ప్రశ్నలకు సొంత మాటల్లో జవాబులు రాయండి.**

1. ఈ పాఠంలో సంభాషణలు ఎవరెవరి మధ్య జరిగాయో రాయండి.
2. ఈ పాఠంలో పిల్లలు వేటి గురించి మాట్లాడుకున్నారు?
3. మీకు తెలిసిన కొన్ని పొడుపు కథలు రాయండి.
4. ఈ పాఠంలో పిల్లలు పొడుపు కథలు, గొలుసుకట్టు ఆటలు ఆడారుగదా! మీరు ఏయే ఆటలు ఆడతారో రాయండి.

## సృజనాత్మకత

**కింది ఆధారాలతో పొడుపు కథలను తయారుచేయండి.**



నాలుగు కాళ్ళ జంతువును

తియ్యటి పాలూ ఇస్తాను

అంబా అంబా అంటాను

ఎవరిని? నేనెవరినీ?



పండ్లలో రాజును నేను

తియ్యగా ఉంటాను నేను

......................................

ఎవరిని? నేనెవరినీ?



అందరికీ మామను నేను

ఆకాశంలో

......................................

......................................



......................................

......................................

......................................

......................................



## ప్రశంస

మీరు మీ స్నేహితులు కలిసి పొడుపు కథలు, గొలుసుకట్టు ఆట ఆడండి. బాగా ఆడిన వారిని అభినందించండి.



## ప్రాజెక్టుపని

పాఠంలో పొడుపు కథలు విన్నారు కదా! అలాంటి మరికొన్ని పొడుపు కథలను సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి.



## భాషాంశాలు

**అ) కింది వాక్యాలు చదవండి. గీతగీసిన పదాలు గమనించండి.**



1. <u>శ్రీను,</u> <u>గణపతి,</u> <u>రాజు</u> బజారుకు వెళ్ళారు.
2. రవి <u>పెన్ను,</u> <u>పుస్తకం,</u> <u>పెన్సిలు</u> కొన్నాడు.
3. జామ చెట్టుపై <u>రామచిలుక,</u> <u>పావురం</u> వాలాయి.

పై వాక్యాలలో గీతగీసిన పదాలు మనుషుల పేర్లు, వస్తువుల పేర్లు, పక్షుల పేర్లను తెలియజేస్తున్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే పదాలను "నామవాచకాలు" అంటారు.

**ఆ) కింది పట్టికలో మీకు తెలిసిన మనుషుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లు రాయండి.**

| మనుషుల పేర్లు | జంతువుల పేర్లు | పక్షుల పేర్లు |
|---|---|---|
| ఉదా॥ అంజలి | ఉదా॥ కుక్క | ఉదా॥ నెమలి |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |



ఈ మాసపు పాట

# చందమామ

అందమైన చందమామ
అందరాని చందమామ
అమ్మా నా చేతిలోని
అద్దములో చిక్కినాడే ॥అందమైన॥

రెక్కలు నాకుంటేనా
ఒక్క ఎగురు ఎగిరిపోనా?
నెలవంకతో ఆటలాడి
నీ వాడికే తిరిగి రానా? ॥అందమైన॥

గున్నమావి కొమ్మలలో
సన్నజాజి రెమ్మలలో
నక్కినక్కి దొంగల్లే
నన్ను చూచి నవ్వినాడే ॥అందమైన॥

లెక్కలేని చుక్కలకీ
చక్రవర్తి చందమామ
నీలి నీలి మబ్బులలో
తేలిపోవు చందమామ ॥అందమైన॥



## కవి పరిచయం



**నండూరి రామమోహనరావు** (24.4.1927 – 2.9.2011)

కవి, అనువాదకులు, గొప్ప భావుకులు. 'హరివిల్లు' ఆయన రచించిన బాలగేయాల సంపుటం. 'నరావతారం', 'విశ్వరూపం'ల ద్వారా విజ్ఞాన శాస్త్రాన్ని సులభశైలిలో పాఠకులకు పరిచయం చేశారు. 'విశ్వదర్శనం', 'అక్షరయాత్ర' వంటి రచనలతో పాటు మార్క్‌ట్వేయిన్ రచించిన 'టామ్ సాయర్', 'హకల్ బెరిఫిన్' వంటి అనువాదాలు కూడా చేశారు.

ఈ మాసపు కథ

# వికటకవి

- తెనాలి రామకృష్ణ కథలు

కృష్ణాతీరంలో గార్లపాడు అనే ఊరు ఉంది. ఆ ఊరిలో రామయ్య మంత్రి అనే పండితుడున్నాడు. అతని భార్య లక్ష్మమ్మ. వారి కుమారుడు రామకృష్ణుడు. చిన్నతనంలో రామకృష్ణుని తండ్రి మరణించాడు. మేనమామ అతన్ని తెనాలికి తీసికొని వచ్చాడు. రామకృష్ణుని బడిలో వేశాడు.

రామకృష్ణుడు చదువుకునేవాడు కాదు. బడికి పోయేవాడు కాదు. పొద్దున్నే ఇంటి నుంచి బయలుదేరి అటూ ఇటూ తిరిగేవాడు. సాయంత్రం ఇంటికి చేరేవాడు. చదువు లేదు. అల్లరి ఎక్కువ. పెద్దవాడవుతున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు అలా తిరుగుతున్నాడు.అతనికి ఒక సాధువు ఎదురయ్యాడు. సాధువుకు ఎందుకో రామకృష్ణుడి మీద దయ కలిగింది. అతన్ని దగ్గరికి పిలిచాడు. "నాయనా! నీకు ఒక మంత్రం చెప్తాను. కాళికా దేవి గుడికి వెళ్లు. అక్కడ అమ్మవారిని పూజించు. ఈ మంత్రం జపించు. నీకు మేలు కలుగుతుంది" అని చెప్పాడు.

రామకృష్ణుడు మంత్రం నేర్చుకున్నాడు. ఆ మంత్రాన్ని పరీక్షించాలనుకున్నాడు. కాళికాదేవి గుడికి వెళ్లాడు. అమ్మవారి ముందు కూర్చున్నాడు. మంత్రం చదువుతూ కూర్చున్నాడు. పగలు గడిచిపోయింది, రాత్రి గడిచిపోయింది. రామకృష్ణుడు మంత్రం చదువుతూనే ఉన్నాడు. కాళికాదేవి ప్రత్యక్షమయ్యింది.

కాళికాదేవి రెండు చేతుల్లో రెండు పాత్రలున్నాయి. ఆమె రామకృష్ణుని పిలిచింది. "నాయనా! ఇవిగో రెండు పాత్రలు. ఒక దానిలో పాలున్నాయి. మరొకదానిలో పెరుగు ఉంది. పాలు తాగితే గొప్ప పండితుడివవుతావు. పెరుగు తాగితే ఐశ్వర్యవంతుడివవుతావు. నీకేం కావాలో కోరుకో" అంది.

రామకృష్ణుడు సందేహంగా చూశాడు. 'అమ్మా' అవి అసలు ఎలా ఉన్నాయో నాకు తెలియదు. ఆ రెండూ ఇవ్వు. ఒకసారి చూసి చెప్తాను అన్నాడు.

దేవి ఇచ్చింది. రామకృష్ణుడు ఒకసారి పాల గిన్నె వైపు చూశాడు. ఒకసారి పెరుగు గిన్నె వైపు చూశాడు. ఒకసారి అమ్మవారిని చూశాడు. ఒక్కసారే పాలు, పెరుగూ నోట్లో పోసుకున్నాడు.

కాళికాదేవికి కోపం వచ్చింది. "ఇదేం పని? నీవు వికటకవివి అవుతావు ఫో" అంది.

రామకృష్ణుడు దేవి కాళ్లపై బడ్డాడు. క్షమించమన్నాడు. ధనం లేని పాండిత్యం, పాండిత్యం లేని ధనం రెండూ వ్యర్థమే. అందుకే రెండూ కావాలన్నాడు. తల్లీ! దయ చూపించమని వేడుకున్నాడు.

కాళికాదేవికి దయ కలిగింది. ఆశీర్వదించింది. ఈ తెనాలి రామకృష్ణుడే వికటకవిగా ప్రసిద్ధుడు. వికటకవి తిరగవేసి చదవండి. మళ్లీ వికటకవి అవుతుంది. రామకృష్ణుడు రాయల వారి ఆస్థానంలో చేరాడు. అష్ట దిగ్గజాలలో ఒకడయ్యాడు. గొప్ప కావ్యాలు రాశాడు. తెనాలి రామకృష్ణుడన్నా రామలింగడన్నా ఒకరే.

అతన్ని గురించి ఎన్నో కథలున్నాయి. తెలుసుకోండి.

E4H8J6



# 6. మేమే మేకపిల్ల

L5K8R9

**చిత్రం చూడండి – ఆలోచించి మాట్లాడండి**



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?
3. మీ తోటి పిల్లలతో మీరు ఎలా ఉంటారు?

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

______________ ______________ ______________

______________ ______________ ______________

# మేమే మేకపిల్ల

అనగనగా ఒక ఊరు. ఆ ఊళ్లో ఒక మేక. ఆ మేకకు నాలుగు పిల్లలు. నాలుగోదాని పేరు 'మేమే'. దానికి తొందరెక్కువ. మాట వినదు.



ఒకరోజు మేమేకి ఢిల్లీరాజును చూడాలని బుద్ధి పుట్టింది. లేడికి లేచిందే పరుగు కదా! అమ్మకు చెప్పింది రాజును చూడడానికి ఢిల్లీ వెళుతున్నానని. 'నువ్వు చిన్నదానివి. అంతదూరం వెళ్లలేవు' అంది అమ్మ మేక. కాని మేమే వింటేనా. బయలుదేరింది.

'ఢిల్లీ వెళదాం - రాజును చూద్దాం' అని పాడుకుంటూ పరిగెత్తసాగింది.

మధ్యలో ఒక ఏరు వచ్చింది. దానికి అడ్డంగా ఒక కొమ్మ పడి ఉంది. 'మేకపిల్లా, మేకపిల్లా ఎక్కడికెళ్తున్నావ్', 'ఢిల్లీకెళుతున్నా, రాజును చూస్తా' అంది. 'సరే వెళ్లు, కాని ముందు ఈ కొమ్మ నాకు బరువుగా ఉంది. ఆకులన్నీ తినేసెయ్యవా!' అంది ఏరు.



'అమ్మో! నాకు తీరికలేదు. ఢిల్లీకి పోవాలి, రాజును చూడాలి' అని పరిగెత్తింది మేమే.

తోవలో ఒక మంట కనిపించింది మేమేకి. అది ఆరిపోతూ ఉంది. మంట కూడా ఏరులాగే ఎక్కడికి పోతున్నావని అడిగింది మేమేని. అదే జవాబు చెప్పింది మేమే. "నేను ఆరిపోతున్నాను. 'కొంచెం నాలుగు పుల్లలు ఎగదోయమ్మా" అని అడిగింది మంట.

'అమ్మో! ఢిల్లీకి వెళ్లాలి, రాజును చూడాలి. నాకు తీరిక లేదు ఫో' అని కసురుకొన్నది మేమే.

మేమే మళ్లీ పరిగెత్తింది. ఒక చెట్టు ఎదురైంది. దాని చుట్టూ ఒక ముళ్ల కంచె. చెట్టుమీదుగా వచ్చేగాలికి కంచె అడ్డం. గాలి అడిగింది మేమేని. 'మేకపిల్లా, మేకపిల్లా ఎక్కడికి అలా పరుగెత్తుతున్నావ్'.




'అందరూ అడిగేవాళ్లేనమ్మా. నాకేమీ పనిలేదా. మీకు జవాబులు చెప్పడమేనా నా పని?' అంది మేమే.

'సరేలే. కొంచెం ఈ కంచె జరపవూ. నాకు ముళ్లు గుచ్చుకుంటున్నాయి' అంది గాలి.

'నేను ఢిల్లీ వెళుతున్నా, రాజును చూడాలి. తీరికలేదు. ఫో ఫో' అని చీదరించుకుంటూ పరిగెత్తిపోయింది మేమే.

అలా అలా మేమే ఢిల్లీలో అడుగుపెట్టింది. అంతా జనం. రాజెవరు? ఎక్కడుంటాడు? ఎలా తెలుసుకోవాలి? ఎటు వెళ్లాలి? అంతా గందరగోళం.

అంతలో దానికి ఒక మనిషి ఎదురయ్యాడు. మేమే అతన్ని అడిగింది 'ఢిల్లీ రాజును చూడాలి నేను, నాకు తోవ చూపించు'. 'ఓహో అలాగా, నేను రాజు దగ్గరే ఉంటా. నాతోరా చూపిస్తా' అని ఆ మనిషి మేమేని చంకనెత్తుకున్నాడు. అతను రాజుగారి వంటవాడు. ఈరోజుకు భలే కూర దొరికిందిలే అని సంతోషపడ్డాడు.



మేమేని వంటగదిలోకి తీసుకొని వెళ్లాడు. దాన్ని ఒక పెద్ద నీళ్ల కాగులో పెట్టాడు మూతపెడుతూ దానికి చెప్పాడు, 'ఇక్కడే ఉండు. లేకపోతే ఎవరైనా ఎత్తుకుపోగలరు.'

మేమేకి భయంగానే ఉంది. వంటమనిషి వాలకం దానికి నచ్చలేదు.

'భలే భలే మేక పిల్లండి, ఇవ్వాళ ఇదే కూరండి' అని పాడుకుంటూ వెళ్లాడు.

మేమే అంతా విన్నది. కాని ఏం చేయగలదు. ఇంతలో మరొకడు వచ్చాడు. ఆ నీళ్ళ కాగును అన్నం వండే కాగనుకున్నాడు. దాన్ని పొయ్యి మీదికెక్కించాడు. మంట రాజేశాడు. నీళ్లు కొంచెం వేడెక్కాయి.

మేమే భయంతో నీళ్లను అడిగింది. 'నీళ్లూ నీళ్లూ మీరు కాగొద్దు. వేడికి నేను చచ్చిపోతాను.' నీళ్లు అన్నాయి కదా "కొంచెం ఆకులు తినేసి అడ్డం తొలగించమన్నాను కదా! నా మాట విన్నావా? నాకు సాయం చేశావా? నేను ఇప్పుడు నీకెందుకు సాయం చెయ్యాలి?"

మేమేకి తన తప్పు తెలిసింది. కానీ ఏం లాభం? నీళ్ళకు మేమేపై జాలి వేసింది. "నేను వేడెక్కకుండా ఉండాలంటే నిప్పు మండ కూడదు. నువ్వు నిప్పునడుగు" అంది. మేమేకి నిప్పుతో తన ప్రవర్తన గుర్తుకొచ్చింది. ఏడుపు వచ్చింది. నిప్పుతో 'నిప్పూ నిప్పూ నువ్వు మండవద్దు, నేను చచ్చిపోతాను' అంది.

నిప్పు అంది కదా "నాలుగు పుల్లలు ఎగదొయ్యమంటే విన్నావా? నీ మాట నేనెందుకు వినాలి. నీకెందుకు సాయం చేయాలి?" అయినా నిప్పుకు మేమేపై జాలి వేసింది. "నేను మండకూడదంటే గాలి వీచకూడదు. నువ్వు గాలిని అడుగు" అంది.

మేమే ఏడుపు ఆపుకోలేకపోయింది. ఏడుస్తూనే గాలితో అంది. "గాలీ గాలీ నువ్వు గట్టిగా వీచకు. మంట పెద్దదయితే నేను చచ్చిపోతాను."

గాలికి జాలి వేసింది. "చూశావా మరి. నీవు ఎవరికీ సాయం చేయలేదు. మరి నీకెవరు సాయం చేస్తారు? నేను మంటను పక్కకు తోసేస్తాలే. వంట మనిషి నీళ్లు వేడి చూడటానికి మూత తీస్తాడు. గబుక్కున దూకేసి పారిపో" అంది.

గాలి చెప్పినట్లే వంటమనిషి వచ్చాడు. మూత తీశాడో లేదో మేమే ఒక్క దూకు దూకి అదృశ్యమైపోయింది.

'ఢిల్లీ వద్దు
రాజూ వద్దు
అమ్మ మాటే వింటా
ఉండదు నాకే తంటా'

అని పాడుకుంటూ ఎలాగో ఇల్లు చేరుకుంది. అమ్మకు జరిగిందంతా చెప్పింది. అందరికీ సాయం చేస్తానంది. అమ్మ మాట వింటానంది. అమ్మ ఎంతో సంతోషించింది.

## పదాలు - అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| బుద్ధి | = | ఆలోచన | పొగరు | = | గర్వం |
| వాలకం | = | తీరు | తిన్నగ | = | నేరుగా |
| గందరగోళం | = | తికమక | మరగడం | = | కాగడం |
| అదృశ్యం | = | మాయం | కాగు | = | పెద్ద బిందె |

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పాఠంలోని చిత్రాన్ని చూడండి. ఎవరెవరున్నారో ఏం చేస్తున్నారో చెప్పండి.
2. మేకపిల్లకు ఎవరెవరు ఎదురయ్యారో, ఏమని అడిగారో చెప్పండి.
3. మేకపిల్లకు వంటవాడు కాకుండా రాజు ఎదురయితే ఏమి జరిగి ఉండేదో ఊహించి చెప్పండి.
4. మీరు మేకపిల్ల స్థానంలో ఉంటే ఏం చేసేవారో చెప్పండి.

## కవి పరిచయం

చందమామ కథలు

1949లో బాపట్లకు చెందిన ఆర్.శకుంతల రచించిన చందమామ కథ.



## చదవడం - వ్యక్తపరచడం

అ) కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారో పాఠంలో గుర్తించి రాయండి.

1. "అమ్మో నాకు తీరిక లేదు. ఢిల్లీకి పోవాలి, రాజును చూడాలి"

జ. ______________________________

2. "కొంచెం నాలుగు పుల్లలు ఎగదోయమ్మా"

జ. ______________________________

3. "ఓహో అలాగా, నేను రాజు దగ్గరే ఉంటా. నాతోరా చూపిస్తా"

జ. ______________________________

4. "చూసావా మరి. నీవు ఎవరికీ సాయం చేయలేదు. మరి నీకెవరు సాయం చేస్తారు?"

జ. ______________________________

ఆ) కింది పేరాను చదవండి. కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.



అనగనగా ఒక కూరగాయల తోట. ఆ తోటలోని కూరగాయలకు పక్షుల్లా ఎగరాలని కోరిక. వనదేవత వరంతో వాటికి రెక్కలు వచ్చాయి. కూరగాయలు ఎగరటం ప్రారంభించాయి. దొండ, కాకర, మిరప హుషారుగా ఎగిరాయి. సొరకాయ, గుమ్మడి కాయలు ఎగరలేక ఆయాస పడుతున్నాయి. క్యారెట్టు, ముల్లంగి, బెండ చక్కర్లు కొడుతూ ఎగురుతున్నాయి. అంతలో ఒక పక్షుల గుంపు కూరగాయలపై దాడి చేసింది. పక్షులు పొడుస్తుంటే తప్పించుకోడానికి కూరగాయలు నానా తిప్పలు పడ్డాయి. చివరికి ఎలాగోలా తప్పించుకోడానికి తోటలోకి చేరాయి. వనదేవతను ప్రార్థించి తమకు రెక్కలు వద్దన్నాయి. తిరిగి వాటి యథాస్థానానికి చేరిపోయాయి.

1. పై పేరాలో ఉన్న కూరగాయల పేర్లు రాయండి.

జ. ______________________________

2. కూరగాయలకు కలిగిన కోరిక ఏమిటి?

జ. ______________________________

3. కూరగాయలు చివరకు వనదేవతను ఏమని ప్రార్థించాయి?

జ. ______________________________

4. పక్షులు కూరగాయలను ఏమి చేశాయి?

జ. ______________________________

ఇ) ఆ– అభ్యాసంలో ఇచ్చిన పేరా ఆధారంగా కింది వాక్యాలలోని ఖాళీలను పూరించండి.

1. ................ వరంతో కూరగాయలకు రెక్కలు వచ్చాయి.
2. ............... ఎగరలేక ఆయాసపడ్డాయి.
3. కూరగాయలపై .................. గుంపు దాడి చేసింది.
4. కూరగాయలు తప్పించుకొని .......... లోకి చేరాయి.



## పదజాలం

అ) ముందు పాఠంలో 'వికటకవి' కథను చదివారు కదా! 'వికటకవి' పదం ఎటునుండి చదివినా ఒకేలా ఉంటుంది. వీటిని భ్రమక పదాలు అని అంటారు. కింది భ్రమక పదాలను చదవండి. అలాంటివి మరికొన్ని మీరు రాయండి.

**ఉదా॥** జలజ　　మిసిమి　　ముత్యము　　కిటికి

__________　__________　__________　__________

ఆ) కింది ఆధారాలతో గళ్ళను పూరించి మాటలు తయారు చేయండి.

1. గోడకు కొట్టేవి
2. పశువులకు వేసేది
3. భవనానికి మరో పేరు
4. పొలం దున్నడానికి ఉపయోగించేది
5. పక్షిని ఇలా కూడా పిలుస్తారు
6. చెక్కతో చేసేది

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | | | మే | | |
| 2 | | | మే | | |
| 3 | | | మే | | |
| 4 | | | క | | |
| 5 | | | పి | | |
| 6 | | | ల్ల | | |



## స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు సొంత మాటల్లో జవాబులు రాయండి.

1. పాఠం ఆధారంగా మేకపిల్లకు ఎదురైన సంఘటనల గురించి రాయండి.
2. మే మే మేకపిల్లకు గాలి ఏమని హితబోధ చేసింది?
3. మీరెప్పుడైనా అమ్మ వద్దన్న పనులు చేసారా? అవి ఏమిటి?



## సృజనాత్మకత

కింది చిత్రాల ఆధారంగా సంభాషణలు రాయండి.



గాలి : నువ్వు చాలా మారిపోయావు

మేక : అవును. ఇకనుండి మనం స్నేహితులం



నిప్పు :

మేక :



ఏరు :

మేక :

## ప్రశంస

మీ ఇంటికి వచ్చిన స్నేహితులను మీరు ఎలా గౌరవిస్తారో చెప్పండి.

## ప్రాజెక్టుపని

ఏవైనా జంతువుల కథలను సేకరించి మీ తరగతిలో ప్రదర్శించండి.

## భాషాంశాలు



అ) కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాలు గమనించండి.

1. <u>విజయ్</u> తెలివైన బాలుడు.
2. <u>అతను</u> మూడవ తరగతి చదువుతున్నాడు.

మొదటి వాక్యంలో 'విజయ్' నామవాచక పదం కదా !

రెండవ వాక్యంలో 'అతను' అనే పదాన్ని 'విజయ్'కి బదులుగా వాడారు.

ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను 'సర్వనామాలు' అంటారు.

అతడు, ఆమె, అది, మేము, నేను, వారు, వీరు మొదలైనవి "సర్వనామాలు"

ఆ) కింది పట్టికలోని సర్వనామాలను గుర్తించి రాయండి.

**లత, అతను, ఆమె, వీరు, రాజు, చిలుక, అది, చెట్టు, వారు, ఇతను, మేము, వనజ, బడి, నేను, నీవు, మనం**

ఉదా॥ మనం

1. ______________
2. ______________
3. ______________
4. ______________
5. ______________
6. ______________
7. ______________
8. ______________

ఇ) కింది సర్వనామాలను గమనించండి.

| | |
|---|---|
| నేను | మేము/మనం |
| నీవు | మీరు |
| వాడు/ఆమె | వారు/వాళ్లు |
| వీడు/ఈమె | వీరు/వీళ్లు |
| అది | అవి |
| ఇది | ఇవి |



ఈ మాసపు పాట

# తెలుగు తోట





పల్లవి :

ఎంత చక్కనిదోయి ఈ తెలుగు తోట
ఎంత పరిమళమోయి ఈ తోట పూలు

॥ఎంత॥

చరణం :

ఏ నందనమునుండి ఈ నారు తెచ్చిరో
ఏ స్వర్ణనదీజలము ఈ మడుల కెత్తిరో
ఎంత వింతల జాతులీ తోటలో పెరుగు
ఈ తోట ఏపులో ఇంత నవకము విరియ

॥ఎంత॥

చరణం :

ఏ అమృత హస్తాల ఏసురలు తాకిరో
ఏ అచ్చెరల మెరుపులీతీరు దిద్దిరో
ఈ పూల తీరులో ఇంత తీయందనము
ఈ లతల పోకళ్ళ కింత వయ్యారము

॥ఎంత॥

## కవి పరిచయం



**కందుకూరి రామభద్రరావు**
(31-1-1905 - 8-10-1976)

కందుకూరి రామభద్రరావు కవి, విద్యావేత్త. 'లేమొగ్గ', 'తరంగిణి', 'గేయమంజరి' మొదలైన రచనలు చేశారు.

ఈ మాసపు కథ

# మేకపోతు గాంభీర్యం

ఒకరోజు ఒక మేక మంద నుండి తప్పిపోయింది. ఇంటిదారి కోసం వెతుకుతూ... అడివి లోపలికి వెళ్లి పోయింది. చీకటి పడింది. కాని, ఇంటికి వెళ్ళే మార్గం కనిపించలేదు. ఏం చేయాలో పాలుపోక అటూ... ఇటూ తిరుగుతున్న దానికి ఒక రాతి గుహ కనిపించింది. ఆ గుహ లోపలికి వెళ్ళి పడుకుంది.

కొంత సమయం గడిచాక సింహం అక్కడికి వచ్చింది. ఆ గుహ సింహానిదే. లోపలికి వెళ్ళబోయిన సింహానికి ఆ చీకట్లో మిలమిలా మెరుస్తున్న మేక కళ్ళు కనిపించాయి. దాంతో భయపడింది సింహం. లోపలికి వెళ్ళకుండా ఆ రాత్రంతా బయటే కూర్చుంది.

సింహం జాడ పసికట్టిన మేకపోతు కూడా భయంతో గడగడా వణికిపోయింది. 'అమ్మో ఇది సింహం గుహ? తెలీక వచ్చి చిక్కుకుపోయాను. దాని కంట్లో పడితే ఇంకేమైనా వుందా! గుటుక్కున మింగేయదూ.. ఎలా ఆపద నుండి గట్టెక్కేది' అనుకుని వున్న చోటనే కూలబడి పోయింది మేకపోతు.

తెల్లవారింది. మేకపోతు దడదడలాడే గుండెను చిక్కబట్టుకుంది. పైకి మాత్రం ధైర్యం ప్రదర్శిస్తూ గుహ బయటకు వచ్చింది. "ఏయ్ ఎవర్నువ్వు?" సింహాన్ని గద్దించి అడిగింది. ఆ గద్దింపు వినగానే సింహం భయంగా "అయ్యా నేను ఈ అడివికి రాజుని. తమరెవరు?" అంది.

"నా గురించి నీవు వినలేదా? ఇప్పటి వరకు నేను తొంభై తొమ్మిది సింహాలను చంపి తిన్నాను. నూరు సింహాలను చంపితే కాని నా గెడ్డం తీయనని వ్రతం పట్టాను. నీకోసమే ఎదురు చూస్తూ నీ గుహలోనే మాటు వేసాను. నిన్ను చంపితే నా వ్రతం పూర్తవుతుంది" అని మేకపోతు గంభీరంగా అంది.

అంతేకాదు రెండు కాళ్ళు పైకెత్తి సింహం మీదకు దూకడానికి సిద్ధం అయింది. మేకపోతు మాటలు నమ్మిన సింహం భయపడి అక్కడి నుండి పారిపోయింది. ఈ విధంగా ఉపాయంతో అపాయాన్ని తప్పించుకుంది మేకపోతు.



W1H2Z8

# 7. పద్యరత్నాలు

P9Y4W6

**చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి**



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. పిల్లలు ఏం చేస్తున్నారు?
3. పెద్దవారితో మీరు ఎలా మాట్లాడతారో చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

| | | |
|---|---|---|
| ______________ | ______________ | ______________ |
| ______________ | ______________ | ______________ |



# పద్యరత్నాలు



**1. అనగ నన‌గ రాగ మతిశయిల్లుచు నుండు**
**తినగ తినగ వేము తియ్య నుండు**
**సాధనమున పనులు సమకూరు ధరలోన**
**విశ్వదాభిరామ వినుర వేమ!**



**అర్థాలు :** అనగననగ = పాడగా పాడగా; అతిశయిల్లు = అభివృద్ధిచెందు; వేము = వేప; సాధనము = అభ్యాసం; సమకూరు = నెరవేరు; ధర = భూమి, నేల.

**భావం :** ఓ వేమా! పాడగా పాడగా రాగం అభివృద్ధిచెందుతుంది. తినగా తినగా వేపాకు కూడా తినటానికి తియ్యగా ఉంటుంది. అలాగే బాగా సాధన చేస్తే ఎంతటి కష్టమైన పనినైనా తేలికగా చేయగల్గుతాం.



**2. బహుళ కావ్యములను పరికింపగా వచ్చు**
**బహుళ శబ్దచయము పలుకవచ్చు**
**సహన మొక్కటబ్బ చాల కష్టంబురా**
**విశ్వదాభిరామ వినురవేమ**

**అర్థాలు :** బహుళ = అనేక; కావ్యములు = గ్రంథాలు; పరికించు = పరిశీలించు; శబ్దచయము = పదాల సమూహం; సహనము = ఓర్పు; అబ్బు = అలవాటగు

**భావం :** ఓ వేమా! అనేక రకాల గ్రంథాలను చదివి ఉండవచ్చును. ఎన్నో మాటలు మాట్లాడడం వచ్చి ఉండవచ్చు. కాని 'ఓర్పు కలిగిఉండడం' అనేది చాలా కష్టమైన పని. అందువల్ల ప్రతిఒక్కరూ ఓర్పును అలవరచుకోవాలి.

**3. చదువు చదవకున్న సౌఖ్యంబు నుండదు**
**చదువు చదివెనేని సరసుడగును**
**చదువు మర్మమెరిగి చదివిన చదువురా**
**విశ్వదాభిరామ వినురవేమ!**



**అర్థాలు :** చదువు = విద్య; చదవకున్న = నేర్చుకోకపోతే; సౌఖ్యం = సుఖం; సరసుడు = మంచిని గ్రహించగలవాడు; మర్మము = సారం, భావం, రహస్యం.

**భావం :** ఓ వేమా! మనం సుఖంగా జీవించాలంటే చదువు ఉండాలి. చదువు ఉన్నవాడే అన్నింటిని చక్కగా గ్రహించగలుగుతాడు. అందుకే చదువు సారం తెలుసుకొని చదవటమే నిజమైన చదువు.

4. ఐకమత్యమొక్క టావశ్యకంబెప్డు
దాని బలిమి నెంత యైన గూడు
గడ్డి వెంటి బెట్టి కట్టరా యేనుంగు
విశ్వదాభిరామ వినురవేమ!



**అర్థాలు** : ఐకమత్యం = కలసి ఉండడం; ఆవశ్యకం = అవసరం; ఎప్డు = ఎల్లప్పుడు; బలిమి = బలం

**భావం** : ఓ వేమా! ఐకమత్యమొక్కటే ఎప్పుడూ అవసరం. దాని బలం వల్ల ఎంతటి ప్రయోజనమైనా చేకూరుతుంది. గడ్డి పరకలు బలహీనమైనవి అయినా వాటినన్నింటిని కలిపి వెంటిపేనితే, ఆ వెంటితో పెద్ద ఏనుగునైనా కట్టవచ్చు.



5. కమలములు నీటబాసిన
కమలాప్తుని రశ్మి సోకి కమలినభంగిన్
తమతమ నెలవులు దప్పిన
తమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!

**అర్థాలు** : కమలములు = తామరపూలు; కమలాప్తుడు = సూర్యుడు (తామరలకు మిత్రుడు); రశ్మి = కిరణము, వేడి; సోకి = తాకి, తగిలి; నెలవు = చోటు.

**భావం** : సుమతీ! తామరలు తమ నివాసమైన నీటిని వదిలితే తమ మిత్రుడైన సూర్యుని వేడిచేత వాడిపోతాయి. అలాగే మానవులు కూడా తమ స్థానాలు వదిలి, ఉండకూడని చోట ఉంటే, తమ స్నేహితులే శత్రువులు అవుతారు. ఇది నిజం.

6. లావుగల వానికంటెను
భావింపగ నీతిపరుడె బలవంతుండౌ
గ్రావంబంత గజంబును
మావటివాడెక్కినట్లు మహిలో సుమతీ.



**అర్థాలు** : సుమతీ = మంచిబుద్ధిగలవాడా, లావు = బలం / శక్తి, భావింపగ = ఆలోచింపగ, నీతిపరుడె = తెలివిగల వాడే, గ్రావం = కొండ, గజము = ఏనుగు, మావటివాడు = ఏనుగును నడిపించేవాడు, మహి = భూమి.

**భావం** : సుమతీ! శరీర బలం ఉన్నవాడికంటె తెలివి తేటలు ఉన్నవాడే బలవంతుడు. ఎలాగంటే కొండలా ఉండే ఏనుగును సైతం మావటివాడు అవలీలగా లొంగదీసుకొని నడిపిస్తాడుకదా!

**7.** కలిమి గల లోభి కన్నను
విలసితముగ పేద మేలు వితరణియైనన్
చలి చెలమ మేలుగాదా
కులనిధి యంభోధి కన్న గువ్వలచెన్నా!



**అర్థాలు** : కలిమి = సంపద; లోభి = పిసినారి; విలసితముగ = చక్కగా; పేద = బీదవాడు; వితరణి = దాత; చలిచెలమ = మంచినీటిగుంట; కులనిధి = ఎక్కువ నీరు కలిగినది; అంభోధి = సముద్రం.

**భావం** : ఓ గువ్వలచెన్నా! ధనవంతుడైన పిసినారికంటే దానగుణం గల పేదవాడు మేలు. ఎలాగంటే అపారమైన నీరు ఉండే సముద్రం కంటే మంచినీరు అందించే చిన్న నీటిగుంట మంచిది కదా!



**8.** దేశసేవ కంటె దేవతార్చన లేదు
స్వార్థపరత కంటె చావు లేదు
సానుభూతి కంటె స్వర్గంబు లేదురా
లలిత సుగుణ జాల తెలుగు బాల

**అర్థాలు** : అర్చన = పూజ, సేవ; స్వార్థపరత = అన్నీ తనకే కావాలనుకోటం; చావు = మరణం, చనిపోవటం; సానుభూతి = దయకలిగి ఉండటం; స్వర్గం = సుఖం.

**భావం** : ఓ తెలుగుబాల! దేశానికి సేవ చేయడంకంటె మించిన దైవ పూజ లేదు. అలాగే అన్నీ తనకే కావాలనుకోవడానికి మించిన చావు లేదు. ఇతరుల పట్ల జాలి కలిగి ఉండడంకంటే మించిన స్వర్గం లేదు.

**9.** సంపదల తేలునప్పుడిచ్చకములాడి
అన్న, తమ్ముడు యనువారలాప్తవరులె
కష్టదినముల నే దిక్కుగాంచనప్పుడు
చేయి యందిచ్చు వారెపో చెలిమికాండ్రు



**అర్థాలు** : ఇచ్చకములు = ప్రియమైన మాటలు; ఆప్తవరులు = హితులు; కాంచు = చూచు; చెలిమికాండ్రు = స్నేహితులు;

**భావం** : మనం సంపదలతో తులతూగేటప్పుడు అన్నా, తమ్ముడా అని పిలిచేవాళ్లు, మన మనస్సుకు నచ్చేటట్లు మాయమాటలు మాట్లాడేవాళ్లు మనకు ఆప్తులు కారు. కష్టాలు వచ్చి మనకు దిక్కు తోచనప్పుడు సహాయం చేసేవాళ్లే నిజమైన స్నేహితులు.

## కవి పరిచయం

| | | | |
|---|---|---|---|
| 1. | **కవి** | : | వేమన (1, 2, 3, 4 పద్యాలు) |
| | **జననం** | : | 17-18 శతాబ్దాల మధ్య కాలం |
| | **జన్మస్థలం** | : | కడప జిల్లాకు చెందిన వారని చరిత్రకారులు భావిస్తున్నారు. |
| | **వేమన సమాధి** | : | అనంతపురం జిల్లాలోని కదిరి ప్రాంతంలోని కటారుపల్లె. |
| | **శతకం** | : | వేమన శతకం |

| | | | |
|---|---|---|---|
| 2. | **కవి** | : | బద్దెన (5,6 పద్యాలు) |
| | **కాలం** | : | 13వ శతాబ్దం |
| | **శతకం** | : | సుమతీ శతకం |

| | | | |
|---|---|---|---|
| 3. | **కవి** | : | గువ్వల చెన్నడు (7వ పద్యం) |
| | **కాలం** | : | క్రీ.శ. 17-18 శతాబ్దాలకు చెందిన కవి |
| | **స్వస్థలం** | : | కడప జిల్లాలోని రాయచోటి ప్రాంతం |
| | **మకుటం** | : | గువ్వల చెన్నా. |

| | | | |
|---|---|---|---|
| 4. | కవి | : | జంధ్యాల పాపయ్య శాస్త్రి (8వ పద్యం) |
| | జననం | : | 4-8-1912 - 12-06-1992 |
| | స్వస్థలం | : | గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు మం॥ కొమ్మూరు గ్రామంలో జన్మించారు. |
| | ఇతర రచనలు | : | విజయశ్రీ, ఉదయశ్రీ, కరుణశ్రీ మొదలైన కావ్యాలు రచించారు. |

| | | | |
|---|---|---|---|
| 5. | కవి | : | దువ్వూరి రామిరెడ్డి (9వ పద్యం) |
| | కాలం | : | 9-11-1895 - 11-09-1947 |
| | స్వస్థలం | : | నెల్లూరు జిల్లా |
| | రచనలు | : | కృషీవలుడు, జలదాంగన, గులాబితోట, పానశాల మొదలైనవి. |

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పద్యాలను రాగయుక్తంగా పాడండి. వాటి భావాలు చెప్పండి.
2. "దేశ సేవ కంటె దేవతార్చన లేదు" అనే పద్యం ద్వారా మీరేం తెలుసుకున్నారో చెప్పండి.
3. నిజమైన స్నేహితులు ఎవరు?
4. పాఠంలోని పద్యాలలో మీకు బాగా నచ్చిన పద్యం ఏది? దాని గురించి చెప్పండి.



### చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది పద్యపాదాలను చదవండి. పాఠంలోని పద్యాలలో గుర్తించి గీతగీయండి.**



1. చదువు, చదివెనేని సరసుడగును.
2. తినగ తినగ వేము తియ్యనుండు.
3. కష్టదినముల నే దిక్కు గాంచనప్పుడు
4. చలి చెలమ మేలుగాదా.

**ఆ) కింది పద్య భావాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఓ గువ్వలచెన్నా! ధనవంతుడైన పిసినారికంటే దానగుణం గల పేదవాడు మేలు. ఎలాగంటే అనంతమైన ఉప్పునీరు గల సముద్రముకన్నా, తాగడానికి పనికివచ్చే మంచినీరు ఉన్న చిన్న గొయ్యి మంచిది కదా!

1. పై పేరాలో ఉన్న ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను గుర్తించి రాయండి.

జ. ______________________________

2. దాన గుణం గల పేదవాడిని కవి దేనితో పోల్చాడు?

జ. ______________________________

3. కవి ధనవంతుడైన పిసినారి కంటె ఎవరు మేలని చెప్పాడు?

జ. ______________________________

4. పై భావంలో 'అంభోధి' అనే పదానికి సమానార్థాన్ని గుర్తించి రాయండి.

జ. ______________________________

ఇ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పిల్లలూ! తాళ్ళపాక తిమ్మక్క తెలుగులో మొదటి కవయిత్రి. ఈమె అసలు పేరు తాళ్ళపాక తిరుమలమ్మ. తాళ్ళపాక అన్నమాచార్యుల భార్య. ఈమె 'సుభద్రా కళ్యాణం' అనే కావ్యాన్ని రాసింది. ఆ కావ్యం తేటతెలుగు పదాలతో ఉండి అందరిచేత ప్రశంసలందుకుంది.

అ) పేరాలోని ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు రాయండి.

జ. ______________________________

ఆ) తాళ్ళపాక తిమ్మక్క అసలు పేరేమిటి?

జ. ______________________________

ఇ) తాళ్ళపాక తిమ్మక్క రాసిన కావ్యం పేరు ఏమిటి?

జ. ______________________________

ఈ) ఆమె రాసిన కావ్యం ఎలాంటి పదాలతో ఉంది?

జ. ______________________________



పై పేరా ఆధారంగా ఒప్పు (✓), తప్పు (✗) లను గుర్తించండి.

అ) తాళ్ళపాక తిమ్మక్క అన్నమాచార్యుల భార్య. ( )

ఆ) 'సుభద్రా కళ్యాణం' కావ్యాన్ని తిక్కన రచించారు. ( )

ఇ) తెలుగులో మొదటి కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క. ( )

ఈ) 'సుభద్రా కళ్యాణం' తేట తెలుగు పదాలతో చెప్పబడింది. ( )



## పదజాలం

అ) కింది పదాలలో దాగివున్న పదాలను రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా: 1. | సుమతి : | సుమ | మతి | 6. | పనస : | ______ | ______ |
| 2. | మైదానం : | ______ | ______ | 7. | తారకం : | ______ | ______ |
| 3. | వానరం : | ______ | ______ | 8. | రమణి : | ______ | ______ |
| 4. | వసతి : | ______ | ______ | 9. | కలత : | ______ | ______ |
| 5. | గోదారి : | ______ | ______ | 10. | లక్షణం : | ______ | ______ |

**ఆ) కింది పదాల ఆధారంగా సొంతవాక్యాలు రాయండి.**

1. వేము, చేదు : వేము చేదుగా ఉంటుంది.
2. మిత్రుడు, సహాయం : ______
3. మేలు, పొరుగువారు : ______
4. ఓర్పు, కష్టం : ______

**ఇ) కింది ఆధారాలను జతపరచి సరదాగా ఓ పద్యాన్ని రాద్దాం.**

| | | |
|---|---|---|
| 1. | పాత రేడియోలు | నేటి బాల |
| 2. | నేటి టెలివిజనులు | కోరుకున్నది దక్కు |
| 3. | కొత్త ఫోనునందు | పాటలన్ వినిపించు |
| 4. | నిజమిదేగదయ్య | నీతి పంచు |

పాత రేడియోలు పాటలన్ వినిపించు

______

______

______



## స్వీయరచన



**అ) కింది పద్య పాదాలకు భావాలు సొంత మాటల్లో రాయండి.**

1. బహుళ కావ్యములను పరికింపగావచ్చు.
2. 'సాధనమున పనులు సమకూరు ధరలోన'.
3. 'స్వార్థపరతకంటె చావులేదు'

**ఆ) వేమన చదువు గురించి ఏమని చెప్పాడో రాయండి.**

**ఇ) 'దేశ సేవకంటె' పద్య భావాన్ని మీ సొంత మాటల్లో రాయండి.**

## సృజనాత్మకత

కింది చిత్రాల ఆధారంగా కథను రాయండి.



ఒక అడవిలో జంతువులన్నీ స్నేహంగా ఉండేవి.



ఒకరోజు అడవిలో...







## ప్రశంస

పాఠంలోని పద్యాలు పాడుకున్నారుకదూ! మీ తరగతిలో పద్యాలు, పాటలు బాగా పాడేవారిని మీరు ఎలా మెచ్చుకుంటారో చెప్పండి?

## భాషాంశాలు

అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.



1. అమ్మ అన్నం వండింది.
2. నాన్న బజారుకు వెళ్ళాడు.
3. అమ్మమ్మ కథ చెప్పింది.
4. చెల్లి జామపండు కోసింది.

పైన గీత గీసిన పదాలు అమ్మ, నాన్న, అమ్మమ్మ, చెల్లి చేసిన పనులను తెలియ జేస్తున్నాయిగదా! ఇలా పనులను తెలియజేసే పదాలను 'క్రియా పదాలు' అంటారు.

చేశాడు, తిన్నారు, కోసింది, చూసింది, వెళతాడు, వస్తాడు, చెప్పాడు, వండుతున్నాడు, చేస్తున్నారు, గీసింది మొదలయినవి క్రియపదాలు

ఆ) ఇలాంటి క్రియా పదాలను **'పొడుపు-విడుపు'** పాఠంలో గుర్తించి రాయండి.

__________ __________ __________ __________

__________ __________ __________ __________

ఇ) కింది వాక్యాలు పరిశీలించండి. క్రియా పదాలు ఎప్పుడెప్పుడు ఎలా మారాయో గమనించండి.

| | | |
|---|---|---|
| నేను | అన్నం | తిన్నాను |
| మేము / మనం | అన్నం | తిన్నాం |
| నీవు | అన్నం | తిన్నావు |
| మీరు | అన్నం | తిన్నారు |
| వాడు / అతను | అన్నం | తిన్నాడు |
| ఆమె / అది | అన్నం | తిన్నది |
| వాళ్లు | అన్నం | తిన్నారు |
| అవి | అన్నం | తిన్నాయి |



ఈ మాసపు పాట

# అందమైన పాట



ఆవు పాల వంటిది అందమైన పాట
పుట్ట తేనె వంటిది చిట్టి పాప మాట

అమ్మపాట పాపలకు కమ్మని చెవివిందు
బొమ్మలాట పాపలకు కమ్మని కనువిందు

పాటలతో ఆటలాడు పాపాయిల చెలిమి
దేశమాత మనసులోని ఆశలకే బలిమి

పాటపాడి బుజ్జిపాప పారవశ్యమొందాలి
మాటలాడి ముద్దుపాప మనుగడ సాధించాలి

అందాలను చందాలను పందిరిగా వేయాలి
అందులోన లతలవోలె అల్లుకుంటు పోవాలి

కన్నతల్లి ముద్దులోని వెన్నలారగించాలి
కన్నతండ్రి ముద్దులోని వెన్నెల వెలిగించాలి

చదువులలో సారమెల్ల సాధనలో నిలపాలి
తెలుగువాణి తియ్యదనము నలుమూలల తెలపాలి

## కవి పరిచయం



**జి.వి.సుబ్రహ్మణ్యం** (10.9.1935 -15.8.2006)

విద్వాంసులు, విమర్శకులు. తెలుగులో నవ్యసంప్రదాయ దృష్టితో సాహిత్య విమర్శ చేపట్టారు. 'వీరరసము', 'రసోల్లాసము', సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు రచనలు చేశారు.

# దిలీపుని కథ

- పురాణ కథ

దిలీప మహారాజుకు సంతానం లేదు. ఆయన భార్య సుదక్షిణా దేవి. మహారాజు పిల్లలు లేరనే తన బాధను గురువైన వశిష్ఠునికి చెప్పుకున్నాడు. గురువు ఆయనకు నందిని అనే ఒక ఆవును చూపించి దానికి సేవ చేయమన్నాడు.

మహారాజ దంపతులు నందినిని ఎంతో ప్రేమగా పెంచసాగారు. దిలీపుడు ప్రతిరోజూ స్వయంగా దాన్ని సమీపంలోని అడవికి మేతకి తీసుకొని వెళ్ళేవాడు. ఒకరోజు ఎప్పటిలాగానే దిలీపుడు నందినిని అడవికి తీసుకొని వెళ్ళాడు. నందిని మేత మేస్తూ దారి తప్పి, ఒక సింహం గుహలోకి వెళ్ళింది. నందినిని చూసిన సింహం తనకు ఆహారం దొరికిందని సంబరపడింది. దానిని తినబోయింది.

నందిని అరుపులు విన్న దిలీపుడు పరుగున గుహవద్దకు వచ్చాడు. ఆవును విడిచిపెట్టమని సింహాన్ని కోరాడు. సింహం నవ్వి, “ఓ మహారాజా! నేను ఆకులు, గడ్డి తిని బతకలేను. నా ఆహారం జంతువులే కదా! దేశాన్ని ఏలే రాజువు. నీకు తెలియదా! మరి నన్ను ఏం తిని బతకమంటావు? నువ్వే చెప్పు”. అంది.

రాజు ఒక్క క్షణం ఆలోచించాడు. సింహంవైపు చూసి “ఈ గోమాతను కన్నబిడ్డలా చూసుకుంటానని మా గురువుగారికి మాటిచ్చాను. దయ ఉంచి గోమాతను విడిచిపెట్టు. దానికి బదులు నన్ను నీ ఆహారంగా స్వీకరించు”. అని ప్రాధేయపడ్డాడు.

దిలీపుని మాటలు విని, సింహం ఆశ్చర్యపోయింది. “నీవు బతికిఉంటే వెయ్యి ఆవులను దానం చేయగలవు. నీ ప్రాణాలు వదులుకుంటావా?” అని ప్రశ్నించింది. అపుడు రాజు “ఒక గోమాతను కాపాడలేని, ఒక మృగరాజు ఆకలి తీర్చలేని నేను ఈ దేశాన్ని ఎలా పాలించగలను?” అని వినయంగా బదులిచ్చాడు.

సింహం సరేనంది. రాజు కళ్ళు మూసుకున్నాడు. అంతే! అతనిపై పూల వాన కురిసింది. రాజు కళ్ళుతెరిచి చూస్తే దేవతలు ప్రత్యక్షమయ్యారు. “ఓరాజా! నీ ధర్మనిరతిని పరీక్షించడానికే మేము ఈ సింహాన్ని సృష్టించాము. నువ్వు మా పరీక్షలో నెగ్గావు. ఇక నువ్వు నిశ్చింతగా వెళ్ళవచ్చు” అన్నారు. మహారాజు వారికి నమస్కరించి నందినిని తీసుకొని ఇంటికి వెళ్ళాడు. కొన్నాళ్ళకు ఆ రాజుకు ఒక కుమారుడు జన్మించాడు. అతనే రఘు మహారాజు. ఈ వంశం వాడే శ్రీరాముడు.



# 8. మా వూరి ఏరు

చిత్రం చూడండి – ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.
3. మీరుండే ప్రాంతంలో నదులు గానీ చెరువులు గానీ ఉన్నాయా! వాటి గురించి చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

# మా వూరి ఏరు



చూడచక్కని ఏరు మా వూరి ఏరు !
ఏడాది కొకసారి ముచ్చటగ పారు
ఏటి మధ్యను గలవు నల్లని గుండ్లు
ఏటి కిరువైపులా మొగలి పొదరిండ్లు

॥చూడచక్కని॥

పొదరిండ్లు దాగి మొగలి మొగ్గల్లు
మధుర సుగంధమ్ము దిక్కులను జల్లు
వాన బాగుగ కురిసి చెరువుల్లు నిండు
వరద వచ్చిన వేళ చూడాలి మీరు

॥చూడచక్కని॥

ఉప్పొంగి మా ఏరు ప్రవహించుతుంది
ఉరవడితొ మా ఏరు ప్రవహించుతుంది
హోరు హోరున రొదలు వినువీథి ముట్ట
హొయలుగా మా ఏరు ప్రవహించుతుంది

॥చూడచక్కని॥

చూడవలెనే గాని చెప్పంగ లేము
మూణ్ణాళ్ళ తిరుణాల మా ఏటి వరద

ఆ పైన ఆ పొంగు ఏమౌనొగాని
ఆశ్చర్యముగ ఏరు ఇంకిపోతుంది। ।చూడచక్కని॥

ఇంకిపోయిననేమి మా ఏటిలోన
ఇసుక తిన్నెలు కనులపండుగై యుండు,

ఎవ్వరేమనుకొన్న మా కేమి కొరత ?
మా ఏరె మాకొక్క ఉద్యాన వనము. ।చూడచక్కని॥



## పదాలు - అర్థాలు

| | | |
|---|---|---|
| ఏడాది | = | సంవత్సరం |
| ముచ్చటగ | = | చక్కగా |
| పారు | = | ప్రవహించు |
| గుండ్లు | = | గుండ్రని రాళ్ళు |
| పొదరిండ్లు | = | దట్టమైన పొదలు |
| సుగంధము | = | మంచి వాసన, సువాసన |
| వరద | = | ఎక్కువ నీటి ప్రవాహం |
| రొదలు | = | శబ్దాలు |
| వినువీథి | = | ఆకాశం |
| హొయలుగా | = | వయ్యారంగా |
| తిరుణాళ్లు | = | ఊరి పండుగ; వేడుక |
| పొంగు | = | ప్రవాహం పెరుగు |
| ఇంకిపోవడం | = | కనిపించకుండా నేలలోకి వెళ్లిపోవడం |
| ఇసుక తిన్నెలు | = | ఇసుక మేటలు |
| కొరత | = | తక్కువ |
| ఉద్యానవనం | = | పూల తోట |
| ప్రారంభించు | = | మొదలుపెట్టు |
| ఏరు | = | నది |

## గేయ సారాంశం

మా ఊరి ఏరు చాలా అందంగా వుంటుంది. అది యేడాదికి ఒకసారే పారుతుంది. ఏటి మధ్యలో గుండ్రని నల్లని రాళ్ళు వున్నాయి. ఏటికి ఇరువైపుల మొగలి పొదలు వున్నాయి. ఆ పొదల మధ్యలో మొగలి పూలు మంచి వాసనను నలుదిక్కులా వెదజల్లుతుంటాయి. వానలు బాగా కురిసినపుడు చెరువులు నిండి వరదలు వస్తాయి. ఆ సమయంలో వేగంగా ఉప్పొంగి మా ఏరు ప్రవహిస్తుంది. హోరు హోరుమనే శబ్దంతో ఏరు ప్రవహిస్తుంటే ఆ అందం మాటలలో చెప్పలేము. ఏటి వరద మూడునాళ్ళ ముచ్చటై ఆ తరువాత ఏమౌతుందో గాని ఆశ్చర్యంగా మాయమైపోతుంది. నీరు ఇంకిపోయినా, ఏటిలో వుండే ఇసుక తిన్నెలు ఎంతో అందంగా కనిపిస్తాయి. మా వూరి ఏరు మాకొక అందమైన పూలతోట.

## కవి పరిచయం



**మధురాంతకం రాజారాం** (5.10.1930 - 1.4.1999)

సుప్రసిద్ధ కథకులు. రాయలసీమ జీవితాన్ని ప్రతిబింబిస్తూ 400లకు పైగా కథలు రాశారు. మానవ సంబంధాల్లోని సున్నిత పార్శ్వాలను చిత్రించారు. ఉత్తమ ఉపాధ్యాయులు. కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఇవి చేయండి

### వినడం - ఆలోచించి మాట్లాడటం



1. గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి ?
2. ఈ గేయం చదివితే మీకేమనిపించింది ?
3. ఈ గేయంలో ఏరు ఎలా ప్రవహిస్తుందో మీ సొంతమాటల్లో చెప్పండి ?
4. ఈ గేయ సారాంశం చెప్పండి.

### చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది వాక్యాలకు సరిపోయే గేయపంక్తులు గుర్తించి రాయండి.**

1. ఇసుక తిన్నెలు కన్నుల పండుగగా ఉంటాయి.

 ______________________________

2. తియ్యనైన పరిమళాలను దిక్కులకు చల్లుతాయి.

 ______________________________

3. సంవత్సరానికి ఒకసారి అందంగా ప్రవహిస్తుంది.

 ______________________________

4. ప్రవాహం మూడు రోజుల పండుగలా ఉంటుంది.

 ______________________________

**ఆ) కింది పేరాను చదవండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

తెలుగువారు కృష్ణవేణి అనీ, కృష్ణమ్మా అనీ, కృష్ణ అని ఆప్యాయంగా పిలిచే నది కృష్ణానది. ఇది పడమటి కనుమలలోని మహాబలేశ్వరం వద్ద పుట్టింది. అక్కడి నుండి కృష్ణమ్మ కొండలు, కోనలు దాటి శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం ఆనకట్టల ద్వారా పంటలతో సస్యశ్యామలం చేస్తుంది. దాదాపు 1400 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. చివరికి హంసలదీవి వద్ద రెండు పాయలుగా చీలి బంగాళాఖాతంలో కలుస్తుంది.

1. కృష్ణానది ఎక్కడ పుట్టింది ?

 ______________________________

2. కృష్ణమ్మను ఏయే పేర్లతో పిలుస్తారు ?

 ______________________________

3. కృష్ణమ్మ ఎలా ప్రవహిస్తుంది ?

 ______________________________

4. పై పేరాకు శీర్షిక పెట్టండి ?

 ______________________________



'ఆ' అభ్యాసంలో ఇచ్చిన పేరా ఆధారంగా కింది వాక్యాలు తప్పు (×), ఒప్పు (✓) లను గుర్తించండి.

1. కృష్ణానది 1500 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ( )
2. కృష్ణానది పడమటి కనుమలలో పుట్టింది. ( )
3. నాగార్జునసాగర్ ఆనకట్ట కృష్ణానదిపై ఉంది. ( )
4. కృష్ణమ్మ బంగాళాఖాతంలో కలుస్తుంది. ( )

కింది పదాలను చదవండి. 'ఆ' అభ్యాసంలో ఇచ్చిన పేరాలో గుర్తించండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

**ఉదా॥** సస్యశ్యామలం : మా ఊరు పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉంటుంది.

1. ఆప్యాయంగా : ______
2. ప్రయాణం : ______
3. పుట్టింది : ______
4. పాయలు : ______



## పదజాలం

అ) పాఠంలో నల్లనిగుండ్లు -పొదరిండ్లు లాంటి ప్రాసపదాలు ఉన్నాయికదా! అలాంటి పదాలను కొన్ని రాయండి.

ఉదా॥ కట్టుకుంది -ఆడుకుంది ______

______ ______

ఆ) కింది గీత గీసిన పదాలకు సమాన అర్థాలు గల పదాలతో వాక్యాలు తిరిగి రాయండి.



**ఉదా॥** బాటకు <u>ఇరువైపులా</u> పూలమొక్కలు ఉన్నాయి.

**జ.** బాటకు రెండువైపులా పూలమొక్కలు ఉన్నాయి.

2. మా గ్రామంలో <u>ఏడాదికి</u> ఒకసారి జాతర జరుగుతుంది.

జ. ______

3. గాలిపటం <u>వినువీథిలో</u> ఎగురుతుంది.

జ. ______

## స్వీయరచన

**కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఇచ్చిన ఆధారాలతో మీ ప్రాంతంలో ఉన్న ఏరు / నది / చెరువు / కాలువ గురించి నాలుగు వాక్యాలు రాయండి.




2. కవి ఈ గేయంలో ఇసుకతిన్నెల గురించి ఏం చెప్పాడో రాయండి ?
3. వర్షం కురిసేటప్పుడు మీకు ఏమనిపిస్తుందో రాయండి.
4. మొగలి పూలు మంచివాసనలు ఇస్తాయిగదా! అలాంటి మరికొన్ని పువ్వుల పేర్లు రాయండి.

## సృజనాత్మకత

**కింది చిత్రానికి రంగులు వేయండి. నాలుగు వాక్యాలు రాయండి.**



---

---

---



## ప్రశంస

మీ ప్రాంతంలో ప్రవహించే నదికి / చెరువుకు / ఏటికి సంబంధించిన విశేషాలను తెలుసుకొని మీ తరగతి గదిలో మాట్లాడండి.



## ప్రాజెక్టుపని

దిన పత్రికలలో వచ్చిన నదులు, వాటిపై నిర్మించిన ఆనకట్టల చిత్రాలను సేకరించి చార్ట్‌పై అతికించి తరగతి గదిలో ప్రదర్శించండి.



## భాషాంశాలు

పిల్లలూ ! కింది సంభాషణ చదవండి. . , ! ? గుర్తులను సరియైన చోట ఉంచండి.

**చిటుకు :** ఏమోయ్ లటుకూ నేనూ నా మిత్రుడు బుడుగు విశాఖపట్నం వస్తాం. దేని మీద వస్తామో తెలుసా?

**లటుకు :** బస్సు మీదా

**చిటుకు :** కాదు

**లటుకు :** కారు మీదా

**చిటుకు :** కాదు

**లటుకు :** రైలు మీదా

**చిటుకు :** కాదోయ్

**లటుకు :** మరి విమానం మీదా

**చిటుకు :** అబ్బే

**లటుకు :** మరి పడవ మీదా

**చిటుకు :** కాదు బాబూ

**లటుకు :** అయితే నీ మొహం మరి దేని మీద రాదలిచారు

**చిటుకు :** దేని మీదనా మేము రోడ్డు మీద వస్తాము

**లటుకు :** ఓహో అలాగా





ఈ మాసపు పాట

# పంట చేలు



పంటచేల గట్ల మీద నడవాలి
ఊహలేమొ రెక్కలొచ్చి ఎగరాలి
మా ఊరు ఒక్కసారి పోయి రావాలి
జ్ఞాపకాల బరువుతో తిరిగి రావాలి ॥ పంటచేల ॥

ఒయ్యారి నడకలతో ఆ ఏరు
ఆ ఏరు దాటితే మా ఊరు
ఊరి మధ్య కోవెలా, కోనేరు
ఒక్కసారి చూస్తిరా, తిరిగి పోలేరు ॥ పంటచేల ॥

పచ్చని పచ్చికపైనా మేను వాల్చాలి
పైరగాలి వచ్చి నన్ను కౌగిలించాలి
ఏరుదాటి తోట తోపు తిరగాలి
ఎవరెవరో వచ్చి నన్ను పలకరించాలి ॥ పంటచేల ॥

చిన్ననాటి నేస్తాలు చుట్టూ చేరాలి
మనసువిప్పి మాట్లాడే మనుషులు కలవాలి
ఒకరొకరు ఆప్యాయతలొలక బొయ్యాలి
ఆగలేక నా కన్నులు చెమ్మగిల్లాలి ॥ పంటచేల ॥

## కవి పరిచయం



**పాలగుమ్మి విశ్వనాథం** (1-6-1919 - 25-10-2012)
పాలగుమ్మి విశ్వనాథం ఆకాశవాణిలో పనిచేశారు. లలిత సంగీతానికి ప్రచారం కల్పించారు. వేలాది పాటలకు సంగీతం కూర్చారు. గీతకర్త.

ఈ మాసపు కథ

# బుద్ధి బలం

\- పంచతంత్ర కథలు

ఒకప్పుడు భాసురకం అనే పెద్ద సింహం ఉండేది. అది అడవికి రాజు. ప్రతిరోజూ ఎన్నో జంతువులను వేటాడి చంపేది. కాని దానికి రోజుకొక్క జంతువు చాలు. ఒకరోజు అడవిలో జంతువులన్నీ భాసురకం దగ్గరకు వెళ్లాయి, "ప్రభూ! రాజు కర్తవ్యం తన భృత్యుల్ని రక్షించడం; వాళ్లను నాశనం చేయడం కాదు. మీరు అనవసరంగా ఎన్నో జంతువులను చంపుతున్నారు. మీరు మీ గుహలోనే ఉంటే మేము మీకు ఆహారంగా రోజూ ఒక జంతువును పంపుతాం. మీరు దాన్ని చంపి తినవచ్చు" అన్నాయి.

సింహం ఒప్పుకుంది. కొంతకాలం ఈ ఏర్పాటు ప్రకారమే జరిగింది. ఒకరోజు ఒక కుందేలు వంతు వచ్చింది. అది సింహం గుహ వైపు మెల్లగా నడవడం ప్రారంభించింది. తోవలో పెద్ద బావి కనిపించింది. కుతూహలంతో ఆ బావిలోకి తొంగి చూసింది. తన ప్రతిబింబం కనిపించింది. దానికి మెరుపులాంటి ఆలోచన తోచింది. సాయంకాలం దాకా ఉండి అది సింహం గుహకు వెళ్లింది. సింహం ఆకలితో నకనకలాడుతూ ఉంది. కోపంతో ఊగిపోతూ ఉంది.

కుందేలుపై అరిచింది, "నీవు నాకు సరిపోయేంత జంతువువి కాదు.

పైగా ఇంత ఆలస్యం చేశావు. నిన్నూ, జంతువులన్నిటినీ కూడా చంపుతాను".

కుందేలు చెప్పింది, "మహారాజా! నామీద కోపగించకండి. జంతువులకు తెలుసు మేం చాలా చిన్న జంతువులమని. అందుకే నాతోపాటు మరో ముగ్గుర్ని పంపాయి. తోవలో మరో సింహం ఎదురయింది. తను మీకంటే పెద్దదాన్ననీ, బలమైన దాన్ననీ చెప్పింది. తనే అడవికి నిజమైన రాజునని చెప్పింది. నాతో వచ్చిన మూడు కుందేళ్లనూ చంపి తిన్నది. ఈ విషయమంతా చెప్పడానికి నన్ను మీ వద్దకు పంపించింది".

భాసురకానికి చాలా కోపం వచ్చింది. ఆ కొత్త సింహాన్ని చూడడానికి కుందేలుతో బయలు దేరింది. కుందేలు దాన్ని బావి దగ్గరకు తీసుకువెళ్లింది. సింహం నీళ్లలో తన నీడను చూసుకొంది. బావిలో మరొక సింహం ఉన్నట్లు భ్రమించింది. భయంకరంగా గర్జిస్తూ బావిలో దూకింది. దాంతో భాసురకం పని పూర్తయింది. కుందేలు సంతోషంగా ఈ వార్తను జంతువులన్నిటికీ చెప్పింది. అన్నీ కలిసి క్రూర సింహం పీడ విరగడయినందుకు పండగ చేసుకున్నాయి.

M4T3L9



# 9. తొలి పండుగ



చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. రంగు రంగుల ముగ్గులు ఎప్పుడెప్పుడు వేస్తారో చెప్పండి.
3. మీరు ఇష్టంగా జరుపుకునే పండుగ గురించి చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం నుండి మీరు రాయగలిగినన్ని పదాలు రాయండి.**

______________ ______________ ______________

______________ ______________ ______________

# తొలి పండుగ

మాధవరం చాలా అందమైన గ్రామం. ఆ ఊరి చివరన ఉండే తాతల నాటి వేపచెట్టు ఆ గ్రామానికే అందం. అంతేకాదు, అది పిల్లలకు ఆటస్థలం, పెద్దలకు రచ్చబండ కూడానూ. సెలవు రోజుల్లో పిల్లలంతా అక్కడ ఆడి, పాడి ఆనందంగా గడిపేస్తారు. తెచ్చుకున్న పదార్థాలు అందరూ కలసి పంచుకొని ఇష్టంగా తింటారు. రవి అంటే పిల్లలందరికీ చాలా ఇష్టం. రవి చాలా బాగా పాటలు పాడుతాడు. అయితే రవి నడవలేడు. వాళ్ళ అక్క లత రవిని చక్రాల కుర్చీలో అక్కడకు తీసుకొనివస్తూ ఉండేది.

ఆరోజు సెలవు కావడంతో ఆనంద్, శామ్యూల్ వేపచెట్టు కిందకు చేరారు. వాళ్ళిద్దరూ తమ మిత్రుల రాకకోసం ఎదురుచూస్తున్నారు. వసంత ఋతువు కావడంతో వేపపూత రాలి నేలంతా తెల్లగా పరుచుకొని ఉంది. ఆ పక్కనే ఉన్న మామిడి చెట్టుకు గుత్తులు గుత్తులుగా కాయలు వేలాడుతూ కమ్మని వాసన నిస్తున్నాయి.

"అదిగో! లత, రవి వస్తున్నార్రా!" అన్నాడు ఆనంద్. "వాళ్ళు బుట్టలో ఏవో తెస్తున్నార్రా!" అన్నాడు శామ్యూల్. లత రవిని అక్కడికి చక్రాల కుర్చీలో తీసుకొని వచ్చింది. ఏం చేస్తున్నార్రా! ఏం తెచ్చారు మీరు? అని అడిగింది లత శామ్యూల్‌ని. "నేను బెల్లంముక్కలు తెచ్చానక్కా! ఆనంద్ జామకాయలు తెచ్చాడు. ఇంతకూ మీరేం తెచ్చారు!" అని అడిగాడు శామ్యూల్ వాళ్ళ బుట్టలవైపు చూస్తూ. "చాలా తెచ్చాం కూర్చోండి" అన్నాడు రవి.

ఆనంద్ గబగబ వెళ్ళి, ఆపక్కనే రాలిన బాదం ఆకులు ఏరుకొచ్చాడు. వాటిని పక్కన ఉన్న పొలంలోని పంపునీటిలో కడిగి తెచ్చాడు శామ్యూల్. ఆకులు పరచుకొని తెచ్చుకున్న పదార్థాలు పంచుకోసాగారు మిత్రులు.



''అబ్బా! పూర్ణంబూరెలు, గారెలు, పరమాన్నం నాకు ఎంత ఇష్టమో!'' అన్నాడు ఆనంద్. "ఈరోజు ఉగాది పండుగ కదా! మా అమ్మ చేసింది. వీటన్నింటికంటే ముందు ఉగాది పచ్చడి తినాలి" అంటూ గిన్నె మూత తీసి అందరికీ తలా కొంచెం పంచాడు రవి.

"అరే! భలే ఉందే ఉగాది పచ్చడి. తియ్యతియ్యగా... పుల్లపుల్లగా... చేదు చేదుగా..." అంటూ లొట్టలు వేశాడు శామ్యూల్.

అప్పుడే పక్కనే ఉన్న పొలంలో పని పూర్తి చేసుకొని చెట్టుకిందికి చేరాడు రంగయ్య తాత.

“తాతా! చేతులు కడుక్కో. నీకు ఉగాది పచ్చడి పెడతాను. తరువాత పూర్ణాలు, గారెలు కూడా పెడతాను” అంది లత. రంగయ్య తాత చేతులు కడుక్కొని లత పెట్టిన పచ్చడి తిన్నాడు. “నా బంగారు తల్లివమ్మా! పచ్చడి చాలా బాగుంది” అని మెచ్చుకున్నాడు. “ఇంతకీ, పిల్లలూ! ఉగాది పచ్చడి ఎందుకు చేస్తారో మీకు తెలుసా?” అని అడిగాడు రంగయ్య తాత. “తెలీదు తాతా! నువ్వే చెప్పు” అన్నాడు శామ్యూల్.



“ఉగాది తెలుగువారి తొలి పండుగ. ఈ పండుగతోనే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. అందుకే దీనిని తెలుగు సంవత్సరాది అనీ, యుగాది అనీ పిలుస్తాము” అన్నాడు. “పచ్చడి గురించి చెప్పు తాతా!” అని అడిగాడు ఆనంద్ మధ్యలో కల్పించుకుంటూ. “నీకెపుడూ తిండి గోలే! తాతని చెప్పనీ. మధ్యలో అడ్డుపడకు” అని కోప్పడింది లత. తాతతో సహా వారంతా నవ్వారు ఆ మాటకి. “చెబుతున్నా... వేప పూత, లేత మామిడి ముక్కలు, కొత్త చింతపండు, కొత్త బెల్లం, ఉప్పు, కారాలను కలిపి ఉగాది పచ్చడి చేస్తారు. పిల్లలూ! దానిలో చేదు, వగరు, పులుపు, తీపి, ఉప్పు, కారం ఇలా ఆరు రుచులు ఉంటాయి. ఈ పచ్చడినే దేవుడికి నైవేద్యంగా పెడతారు. ఈ పచ్చడిలో వివిధ రుచులు ఉన్నట్లే, మన జీవితంలో కూడా బాధలు, కష్టాలు, సుఖాలు, సంతోషాలు కలగలిసి ఉంటాయని వాటినన్నింటిని మనం సమానంగా తీసుకోవాలని దీని భావం” అని ముగించాడు రంగయ్య తాత.

“అవును తాతా! వీటిని షడ్రుచులు అంటారని మా టీచరు చెప్పారు” అని గుర్తుచేశాడు ఆనంద్. “సరే నాయనా! కాసేపు ఆడుకొని ఇంటికి వెళ్ళండి. పండుగంటే ఆనందాన్ని అందరితో పంచుకోడమే...” అంటూ అక్కడినుండి లేచి వెళ్ళిపోయాడు రంగయ్యతాత.

ఆ తరువాత కొద్దిసేపు ఆటలతో, పాటలతో గడిపారు. రవి చక్కని పాటలు పాడి అందరినీ సంతోషపరిచాడు. పిల్లలందరూ అక్కడినుండి బయలుదేరారు.

ఇంటికి వెళ్ళేదారిలో రామాలయం దగ్గర షామియానా వేసి, తోరణాలు కడుతున్నారు. అదేమిటో చూద్దామని అక్కడికి వెళ్ళారు పిల్లలు. లైటింగ్ దండలు కట్టే కరీముల్లాని చూసి “కరీమ్‌మామా! ఎందుకు ఇవన్నీ కడుతున్నారు?” అని అడిగాడు శామ్యూల్. ఈ రోజు ఉగాది కదా! పంతులుగారు పంచాంగం చెబుతారు. అంటే కొత్త సంవత్సరంలో వాతావరణ వివరాలు, దేశ విదేశాల్లో జరిగే విశేషాలను ముందుగానే చెబుతారన్నమాట అని వివరించాడు కరీముల్లా. “ఓ... అలాఅయితే మేము ఇక్కడే ఉండి వినేసి వెళ్తాము” అని కుర్చీల్లో కూర్చున్నారు పిల్లలు.

## పదాలు - అర్థాలు

| | | |
|---|---|---|
| గ్రామం | = | ఊరు, పల్లెటూరు |
| కమ్మని | = | మంచి, చక్కని |
| తొలి | = | మొదటి |
| ప్రారంభం | = | మొదలు |
| ఆది | = | మొదలు |
| నైవేద్యం | = | దేవుడికి పెట్టేది / నివేదన చేసేది |
| షడ్రుచులు | = | ఆరు రుచులు |
| పంచాంగం | = | ఐదు భాగాలు గలది |
| విశేషాలు | = | కొత్త విషయాలు |

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం

1. మీకు తెలిసిన కొన్ని పండుగల పేర్లు చెప్పండి.
2. పిల్లలూ! సెలవు రోజుల్లో ఎక్కడికి వెళ్ళి ఆటలు ఆడేవారో చెప్పండి.
3. మీకు ఇష్టమైన పండుగ ఏది? దాన్ని మీరు ఎలా జరుపుకుంటారో చెప్పండి.
4. పిల్లలూ! సెలవు రోజుల్లో మీరేమేమి చేస్తారో చెప్పండి.



### చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది వాక్యాలను చదవండి. పాఠం ఆధారంగా ఎవరు ఎవరితో అన్నారో రాయండి.**

1. ఉగాది పండుగ కదా! మా అమ్మ చేసింది.
జ. ______________________
2. లత, రవి వస్తున్నారా!
జ. ______________________
3. నా బంగారుతల్లివమ్మా!
జ. ______________________
4. "కరీమ్‌మామా! ఎందుకు ఇవన్నీ కడుతున్నారు?"
జ. ______________________



**ఆ) కింది పేరా చదవండి.**

ఉగాది పండుగను తెలుగు సంవత్సరాది, యుగాది అనికూడా అంటాం. ఈ పండుగను చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటాం. ఈ పండుగ రోజున చేసే ఉగాది పచ్చడి కష్టసుఖాల కలయికకు ప్రతీక. ఈ పచ్చడిలో తీపి, పులుపు, కారం, వగరు, చేదు, ఉప్పు రుచులు ఉంటాయి. వీటినే షడ్రుచులు అంటారు. ఈరోజున పంచాంగ శ్రవణం చేస్తారు. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములను తెలిపే గ్రంథాన్ని పంచాంగం అంటారు.

కింది పదాలకు సమానార్థాలు ఇచ్చే పదాలు పేరాలో ఉన్నాయి. వాటిని వెతికి రాయండి.

ఉదా॥ 1. గుర్తు : ____________

2. ఆరురుచులు : ____________

3. వినడం : ____________

4. ఐదు అంగాలు : ____________

5. పర్వం : ____________

6. రోజు : ____________

ఈ) కింది సంభాషణలు చదవండి. తెలుగు సంవత్సరాలు, నెలలు, రాశులు గురించి తెలుసుకోండి.

**తేజ :** తాతయ్యా! ఈ పెళ్ళి పత్రికలో శార్వరి నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, ఏకాదశి ధనిష్ఠ నక్షత్రం అని రాసిఉంది.



**తాతయ్య :** శార్వరి అనేది తెలుగు సంవత్సరాలలో ఒక సంవత్సరం పేరు. సంవత్సరాలు మొత్తం అరవై. అవి...

| | | | |
|---|---|---|---|
| 1. ప్రభవ | 16. చిత్రభాను | 31. హేవిళంబి | 46. పరీధావి |
| 2. విభవ | 17. స్వభాను | 32. విళంబి | 47. ప్రమాది |
| 3. శుక్ల | 18. తారణ | 33. వికారి | 48. ఆనంద |
| 4. ప్రమోదూత | 19. పార్థివ | 34. శార్వరి | 49. రాక్షస |
| 5. ప్రజోత్పత్తి | 20. వ్యయ | 35. ప్లవ | 50. నల |
| 6. అంగీరస | 21. సర్వజిత్తు | 36. శుభకృత్తు | 51. పింగళ |
| 7. శ్రీముఖ | 22. సర్వధారి | 37. శోభకృత్తు | 52. కాళయుక్తి |
| 8. భావ | 23. విరోధి | 38. క్రోధి | 53. సిద్ధార్థి |
| 9. యువ | 24. వికృతి | 39. విశ్వావసు | 54. రౌద్ర |
| 10. ధాత | 25. ఖర | 40. పరాభవ | 55. దుర్మతి |
| 11. ఈశ్వర | 26. నందన | 41. ప్లవంగ | 56. దుందుభి |
| 12. బహుధాన్య | 27. విజయ | 42. కీలక | 57. రుధిరోద్గారి |
| 13. ప్రమాది | 28. జయ | 43. సౌమ్య | 58. రక్తాక్షి |
| 14. విక్రమ | 29. మన్మథ | 44. సాధారణ | 59. క్రోధన |
| 15. వృష | 30. దుర్ముఖి | 45. విరోధికృత్తు | 60. అక్షయ |

**తేజ** : అమ్మో! ఎంత బాగా గుర్తున్నాయి తాతయ్య నీకూ... మరి 'ఆశ్వయుజ మాసం' అని ఉంది - అదేమిటి?

**తాతయ్య :** జనవరి నుండి డిసెంబరు వరకూ ఉన్న నెలలు ఆంగ్ల సంవత్సరానికి చెందినవి. అయితే మన తెలుగువారికి ప్రత్యేకమైన నెలలున్నాయి. వాటిని తెలుగు నెలలు అంటారు. అవి

| | | |
|---|---|---|
| 1. చైత్రం | 5. శ్రావణం | 9. మార్గశిరం |
| 2. వైశాఖం | 6. భాద్రపదం | 10. పుష్యం |
| 3. జ్యేష్ఠం | 7. ఆశ్వయుజం | 11. మాఘం |
| 4. ఆషాఢం | 8. కార్తికం | 12. ఫాల్గుణం |

**తేజ** : అమ్మో! నీకు చాలా తెలుసు తాతయ్యా!

**తాతయ్య :** మరి వీటన్నిటిని నీవు బాగా నేర్చుకోవాలి సరేనా!

**తేజ** : సరే తాతయ్యా!

**ఈ) కింది ప్రశ్నల జవాబులను జట్లలో చర్చించండి.**

1. తెలుగు నెలలు ఎన్ని? అవి ఏవి? ______________________
2. తెలుగు సంవత్సరాలు ఎన్ని? అవి ఏవి? ______________________



## పదజాలం

**అ) కింది పండుగల పేర్లు చదవండి. వాటిని ఉపయోగించి ఒక్కొక్క వాక్యం రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| దీపావళి | క్రిస్మస్ | దసరా | హోలీ | శ్రీరామనవమి | సంక్రాంతి |
| బక్రీద్ | మొహర్రం | గుడ్‌ఫ్రైడే | రాఖీ | వినాయక చవితి | రంజాన్ |

ఉదా॥ రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటారు

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________

**ఆ) కింది ఆధారాలతో ఖాళీగా ఉన్న గడులను సరైన అక్షరాలతో పూరించండి.**

1. ఉగాది పచ్చడిలో తీపి నిచ్చేది.
2. ఉగాది పచ్చడిలో చేదు నిచ్చేది.
3. ఉగాది పచ్చడిలో పులుపు నిచ్చేది.
4. గుమ్మానికి తోరణాలుగా కట్టేవి.
5. ఉగాది రోజున ప్రత్యేకంగా వినేది.
6. ఉగాది రోజున నైవేద్యంగా పెట్టేది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | బె | ల్లం |
| | | | | పూ | |
| | | | త | | |
| | | | డా | | |
| | | | శ్ర | | |
| | గా | | | | డి |

ఇ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.

(తోట, ఆటలు, చెట్టు, బొబ్బట్లు, పులిహోర)

**ఉదా॥** గోపి తోటకు వెళ్ళాడు.

1. ______________________________

2. ______________________________

3. ______________________________

## స్వీయరచన

**కింది ప్రశ్నలకు సొంతమాటల్లో జవాబులు రాయండి.**

1. రవి తన మిత్రులకు బూరెలు, గారెలు మొదలైన పిండివంటలు తెచ్చాడుగదా! అలాగే మీకు ఇష్టమైన పిండివంటలు రాయండి.
2. రవి, లత, ఆనంద్, శామ్యూల్ సెలవు రోజుల్లో వేపచెట్టు కింద ఆటలు ఆడతారుగదా! మీరు సెలవురోజుల్లో ఏఏ ఆటలు ఆడతారో రాయండి.
3. 'ఉగాది పచ్చడి' గురించి రంగయ్యతాత ఏమని చెప్పాడు?
4. 'పంచాంగ శ్రవణం' లో ఏఏ విషయాలుంటాయో రాయండి.



## సృజనాత్మకత

**కింది ఆధారాలతో గేయాన్ని పొడిగించండి. చక్కగా పాడండి.**

వసంతకాలపు ఉగాదికి
కోకిల పలికెను స్వాగతం
ఉగాది పచ్చడి చేయడానికి
అమ్మలక్కలు రారండి.
వేపపూత ........................
........................
........................
........................ కలిపారు.
........................ చేశారు.
........................ పెట్టారు.





## ప్రశంస



పిల్లలూ! ఉగాది పండుగ గురించి తెలుసుకున్నారుగదా! అలాగే రంజాన్, క్రిస్మస్ పండుగల గురించి తెలుసుకొని తరగతి గదిలో చర్చించండి.



## ప్రాజెక్టుపని

'క్యాలెండరు' ఆధారంగా ఏఏ పండుగలు, ఏఏ నెలలలో వస్తాయో కింది పట్టికలో పూరించండి.

| పండుగ పేరు | ఆంగ్ల నెల | తెలుగు నెల | తేది | వారం |
|---|---|---|---|---|
| | | | | |



## భాషాంశాలు

అ) పాఠం చదవండి. ద్విత్వ, సంయుక్త అక్షరాలున్న పదాలు గుర్తించి పట్టికలో రాయండి.

| ద్విత్వ అక్షరాలున్న పదాలు | | సంయుక్త అక్షరాలున్న పదాలు | |
|---|---|---|---|
| ____________ | ____________ | ____________ | ____________ |
| ____________ | ____________ | ____________ | ____________ |
| ____________ | ____________ | ____________ | ____________ |

ఆ) కింది పేరాను చదవండి. [ , ]కామా, [ . ]పూర్ణవిరామాలను సరైన చోట ఉంచి పేరాను తిరగ రాయండి.

గోపి ఇంటి నుండి బొబ్బట్లు గారెలు పాయసం పులిహోర తెచ్చాడు అతనికోసం రవి సుధ ఎదురుచూస్తూ ఉన్నారు వారంతా పక్కనే ఉన్న తోటకు వెళ్ళి అరటి ఆకులు మంచినీళ్ళు తెచ్చుకున్నారు చెట్టు కింద కూర్చొని ఆహారపదార్థాలు తిన్నారు కొంతసేపు ఆటలు పాటలతో గడిపారు ఇంటికి తిరిగి వెళ్ళారు

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

ఈ మాసపు పాట

# అందాల తోటలో

అందాల తోటలో బాల ఏమంది ?
ఆడగా పాడగా తోడు రమ్మంది
గున్నామామిడి పైని కోయిలేమంది ?
'కూ' అంటె 'కూ' అన్న కొంటె ఎవరంది
నిండుగా పురి విప్పి నెమలి ఏమంది ?
నృత్యాలు, నాట్యాలు నేర్చుకొమ్మంది
చెట్టుకొమ్మన రామచిలుక ఏమంది ?
సగము కొరికిన పండ్లు చవి చూడమంది
చెంగు చెంగున ఎగిరి జింక ఏమంది ?
పరుగు పందెములోన పస చూడమంది
అంతలంతలమేయు ఆవు ఏమంది ?
ఆగి తియ్యని పాలు త్రాగి పొమ్మంది
క్రొత్తగా కొన్నట్టి గుర్రమేమంది ?
స్వారి చేస్తే నీవు సాహసుడవంది
విరియ బూచిన పండు వెన్నెలేమంది ?
వింత వింతల కథల విందు నేడంది



## కవి పరిచయం

**కస్తూరి నరసింహమూర్తి**

ఈ పాట కస్తూరి నరసింహమూర్తి గారు రచించిన 'పాపాయి సిరులు' అనే గేయసంపుటి నుంచి తీసుకున్నారు.

ఈ మాసపు కథ

# నక్క యుక్తి

- జానపద కథ

ఒక నదీతీరం. నక్క బావ విచారంగా ఉంది. అటూ ఇటూ పచార్లు చేస్తోంది. తనలో తాను ఇలా అనుకుంది. "పరుగులతో, తరగలతో పారుతోంది. ఇప్పుడీనది దాటడం ఎవరి తరం? ఎక్కడో పడింది వాన, వరదలా వచ్చింది నీరు. ఎప్పుడు తీస్తుంది నీరు, ఎలా చేరతాను ఇల్లు"

నక్క బావ ఉపాయమేదని ఆలోచిస్తూ ఉంది. అంతలో నదిలో నుండి ఒక మొసలి బయటికి వచ్చింది. నక్కతో "ఏమిటి నక్క బావా! ఒక్కడవూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ ఉన్నావు?" అంది. మెరుపులా నక్క బావ మదిలో మెరిసిందో ఉపాయం.

అది మొసలితో అంది "నిజమేనయ్యా మొసలి బావా! నిన్ను చూడగానే నాకొక సందేహం వచ్చింది. ఈ అడవిలో నక్కలు ఎక్కువ ఉన్నాయా? ఈ నదిలో మీ మొసళ్ళు ఎక్కువ ఉన్నాయా?"

మొసలి తడుముకోకుండా అంది "అనుమానమెందుకు నక్కబావా? మేమే ఎక్కువ"

నక్క అంది "ఏమో! నాకు మేమే ఎక్కువ అనిపిస్తుంది."

మొసలి అంది, "మా వాళ్ళను ఇప్పుడే పిలుస్తాను. నువ్వే చూచి లెక్కించి చెప్పు"

మొసలి తమ వాళ్ళనందరినీ పేరు పేరునా పిలిచి వరుసగా ఈ ఒడ్డు నుండి ఆ ఒడ్డు వరకు నిలబెట్టించింది.

అప్పుడు నదిపై మొసళ్ళ వంతెన తయారయ్యింది. తన యుక్తి పారినందుకు సంతోషించింది నక్క. ఇక్కడ నుండి అందరినీ లెక్కించాలంటే కష్టం. నేను ఒక్కొక్కరిపై ఎగురుతూ లెక్కిస్తాను" అంది. మొసలి సరే అంది.



నక్క ఒక్కొక్క మొసలిపై దూకుతూ నది దాటింది. అప్పుడు మొసలి "ఇప్పుడు లెక్కించావుగా చెప్పు. మేమే కదా ఎక్కువ ఉన్నది" అంది.

అప్పుడు నక్క నవ్వి "ఈ నది దాటడానికి నేను వేసిన ఎత్తు అది. ఎవరెక్కువ ఐతే మాత్రం వచ్చే లాభం ఏంటి" అంది.

నక్క తెలివికి మొసలి ఆశ్చర్యపోయింది.

A8G4Y1

## కవి పరిచయం

**జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి (1892-1980)**

గద్వాల సంస్థాన కవి, అవధాన విద్యలో నిష్ణాతుడు, సహస్రావధాని. 'ఆంధ్రుల చరిత్ర', 'ఆంధ్ర సామ్రాజ్యం', 'రత్నలక్ష్మీ శతపత్రము', 'కేనోపనిషత్తు' మొదలైన రచనలు చేసారు.